Reg. No. M. 2580.
To
M. R. Ry.

సంవత్సరచందా రు 4 లు.

12-9-31




నెల్లూరుజిల్లా జమీందారీరైతు సంఘ పక్షమున ప్రకటింపబడు వారపత్రిక.

సంపుటము॥ ౧. శనివారము. 19–9–1931. నెల్లూరు. సంచిక ౨౩

## ముల్లు, మొగ్గ.

### సాలిపురుడు.

వేంకటగిరి సభల్ని నిషిద్ధసభలంటే బాగుం టుంది. అడుగడుగున్నా నిషేధాలు నిరోధాలే! ప్యా గకశాలికి వాటికి పుప్పుగల్లు పుట్టకుండా మొదట మధ్యయుగపువాటి ప్రయత్నాలు జరిగినాయి. కానీ ఒకటి సాగిందిగాదు. సర్వంనిర్విఘ్నంగా నిరాఘా టంగా జరిగిపోయింది.

వివిధవార్తలతో భయపెట్టే పుకారాలతో వాతావరణానికి ఒత్తిడి కలిగింది. మొదట యూని యన్ ప్రసిడెంటు కొత్తగా వేసినకాలలో రైతుసభ పెందె సభచేయరాదని యోచనలేని ఉత్తర్వు చేశా డు. అయితే ఏమైంది. ఘాటుగా యువజన సభ యే మో 400 ప్రతినిధులతో జరిగిపోయింది. ఇదే వుల్లం ఘనాలకు బీజం.

♦ ♦ ♦

మదరాసు ప్రభుత్వమే సభలజరిపి ఎక్స్ట్రాన్ని సవరణ చట్టాన్ని లేదిచి అభిప్రాయాల లెలకుమంటుం టే పాపం! వేంకటగిరిలో ఒకసబ్‌కలెక్టరు ఒకపోలీ సు డిప్టీసూపరిం టెండెంటు ఏదోఒకవిధమైన మొగ మోటానికి లోపడి జమీందారీరైతు సభలజరుపరా దని 144 జారీ చేయడం సంతాపకరం! అధికారులస్థితి తలచుకొంటే జాలివేస్తున్నది. ఇంతకుమంచి మసాల తో మాట్లాడే రాజకీయ యువజన సభకులేదు నిషే ధం. ఇది క్యాలెన్సు తప్పిన మనుష్యుల తార్కాణం.

“రాజాగారు కొందరు మనుష్యులతో గల భా చేయించనున్నారు కాబట్టి మీరు సభ చేయ రాదు” అని కలెక్టరు వుత్తర్వు చేయుటం లింగంమీద కాళ్లుపెట్టిన సాహెబును శివుడువిమి చేయలేక పూ జారిని కొట్టినట్లున్నది.

సాయంకాలం జరిగిన బహిరంగసభలో యువ కసభలో రైతుసభ ఉపన్యాసకులే జమీందారులను గూర్చి తీవ్రంగా మాట్లాడినా వారి జోలికిపోయిన వారులేరు. ఇకపడిన గత్తరంతా రైతుసభ అనే పేరు కు మాత్రంగానేవుంది. యువకసభ ఉత్సవంగూడా శాంతంగానే జరిగిపోయింది.

చివరకు రైతులు సభలేమో జరిపినారు. 144 ను మీరి సభచేసి మాకీసై చేయి అనిపించుకొన్నారు, రాత్రి 9 గంటలకు సభజరిగింది. వచ్చిన 450 మంది ప్రతినిధులు కూడారు. అధ్యక్షులోపన్యాసాలు అయి నవి. తీర్మానాలు సైసలా జేశారు. రైతులకు వుత్సాహభంగం కాకుండా రైతుసభలేమి జరిగిపో యినవి. యిప్పటి సైఖరిజూస్తే ప్రభుత్వమేమీ జో క్యం కలిగించుకొనేటట్లు కనబడటంలా.

♦ ♦ ♦

పాపం సత్యమూర్తిగారు నిమిషంలో బయట కొచ్చారు. 144 ను వుల్లంఘింస్తామని ఆంధ్రులు చెలరేగే వకీల్లవాదంతో నియోగంగా వద్దన్నారు. అపుడు ఆయనగారు దీనికంతా తయారై వచ్చారా? ఇంతకు ఇంట్లో చెప్పివచ్చినట్లులేదు ఆయనగారు.

♦ ♦ ♦

వాలంటీర్లుకన్యపవియాంకామాటికి డ్యూటీచేసి తలలేదనిపించారు. ఎట్లాటి వారికైనా టికెట్టు అడ గటం పద్ధతేగాని సభాధ్యక్షులకైనా సరే వారిని గూడా యిది అడగకుంటే బాగుండేది! రాత్రిపూట రైతుసభలో ఒకాయన టాప్ బూట్‌గా వచ్చి విశ్వ నాథదాసు గారిని టికెట్ అడిగాడు. ఇదే మజా. ఇక నీతిబిగిలికి అర్థమేలేదు. అది వారికి అర్థమయ్యే గాబోలుగాని యితరులకుమాత్రం నవ్వువచ్చేది.

♦ ♦ ♦

రాజాగారి పక్షసభ ఏపాటిక మందితోనో జరిగింది. రాజాగారిపాలన బాగున్నదని వచ్చిం వారిదగ్గర చేవ్రాలు చేయించుకొన్నారు. ఇదో ప్రహసనం.

బెజవాడ రెడ్డి శేషురెడ్డిగారి రంగు (రాజకీయ) మారింది. మార్పుకు కారణాలు ఎన్నోవుంటవి. వాటి తో పనిలేదు. ఇకస్వతంత్ర ఎకిటరుగా రు 50 లు జీతంతో రాజాగారి ప్రచారంసాగిస్తారట! మంచిదే కాని అనాటి ఉపన్యాస భాష ఆకార సత్కృతి ప్రతిభను ఉద్దీపింప జేసింది. రెడ్డి పదేండ్లు ఆర్జించు కొన్న పేరు ఒకనాటి తుంపరలో కలిసి పోయినందుకు విచారం.

# పశ్చిమ గోదావరి జిల్లా జమీందారీ రైతుల మహాసభ.

తణుకులో సమావేశమగుట.

(మా కొవ్వూరు విలేఖరి, పశ్చిమ గోదావరి.)

ఈ మహాసభ 27-8-31 వ తేదీన ఉదయం 8 ఘంటలకు తణుకు నాటకశాలలో సుప్రసిద్ధ రైతు ప్రముఖులైన కామూరి వెంకటాచలపతి చౌదరిగారు అధ్యక్షతను సమావేశమైనది. సుమారు 500 మంది జమీందారీ రయితులు వివిధ తాలూకాల నుండియు పై జిల్లాలనుండి కొందరు ప్రముఖులును విచ్చేసిరి. సభ నలంకరించిన వారిలో మల్లెపూడి పల్లంరాజు, మారిపాటి సర్వన్న, పెన్మెత్స సత్యనారాయణ, ఆత్మకూరు గోవిందాచార్యులు, చిట్టూరి యింద్రయ్య, మాగంటి బాపినీడు, దండు నారాయణరాజు, తాడిమేటి కుటుంబశాస్త్రిగార్లు మున్నగు ప్రముఖులు గలరు.

## వెంకటేశ్వరశర్మగారి ఉపన్యాసము.

అధ్యక్షులు జమీందారీ రయితులకు గల ప్రస్తుత యిబ్బందులను గూర్చియు జమీందారీ రయితుల యొక్క సమస్యా ప్రాముఖ్యతను గూర్చియు ప్రథమతః ఉపన్యసించిరి.

అధ్యక్షుల కోరికపై ఆంధ్రజమీందారీ రయితుల కార్యదర్శి శ్రీ. వెంకటేశ్వర శర్మగారు ప్రసంగించుచు జమీందారు ప్రభుత్వాదాయమును వసూలు చేయు ఈస్టిండియా కంపెనీ వలన సృష్టింపబడిన ఒక వ్యక్తిగాని భూస్వామ్యము కలవారు కాదనియు యీ జమీందారులీ సంస్థకు (పూర్వకాలము మాట అటుంచి) ఆధునిక ఆర్థిక జీవనమందు సభ్యత లేదనియు దేశములోను వ్యవసాయిక భూమిలో సగభాగముకంటె హెచ్చు పరిమితిగల భూమి యీ జమీందారులకు చెందియున్నను, గ్రామ పంచాయితీ మొదలు భారత శాసనసభ వరకు గల వోటర్లలో అధిక సంఖ్యాకులు యీ జమీందారీల ప్రదేశములలోని వారైనను దేశదారిద్ర్యము దైన్యత నిరంకుశత్వము అధికముగా యీ జమీందారిలలో నివసించుచున్నవనియు అందుచేత యీ జమీందారీ రైతుల యొక్క ఆర్థికస్థితి చక్కబడినగాని భారతదేశమునకు క్షేమముగాని, శాంతిగాని కలుగజాలదనియు తెలిపిరి. ఇట్టి దృష్టిలో జమీందారిరైతు సమస్య పరిష్కారము కావలసియున్నదనియు ప్రస్తుతము ప్రభుత్వమువారు శాసనసభలో ప్రవేశపెట్టనున్న యెస్టేటు ల్యాండు చట్ట సవరణ బిల్లు 22 సంవత్సరములనుంచి వర్షమునకై భారతపక్షులవలె నిరీక్షించుచున్న జమీందారి రయితులకు ఉప్పు చేపు దర్శనమువలె ఆశాభంగము కలిగించినదనియు, రయితుయొక్క ఆర్థికస్థితిని చక్కపర్చ ప్రస్తుత జమీందారిలలో వున్నట్టియు యెస్టేటు ల్యాండు చట్టమువలన కలిగినట్టియు యిబ్బందులను తొలగించగల మరియొక బిల్లు ప్రవేశపెట్టుట ప్రభుత్వముయొక్క కర్తవ్యమనియు నుడివిరి.

## ఆక్టులో కావలసిన సవరణ

ప్రస్తుత చట్టములోని సవరణాంశములను గూర్చి యిట్లు తెలిపిరి.

(1) పాతపంజరు (Old waste) ప్రస్తుతము నిర్ణయింపబడిన ప్రకారము స్వంతికేవలను రద్దు చేయుట (2) చెట్ల హక్కును పూర్తిగా రయితుకిచ్చుట (3) సజరాజాలను తొలగించుట (4) సెర్మెంటు పెటిల్ మెంటు పూర్వము గాని దర్మిలాను గాని పుట్టబడిన చెరువులు (పడకలు గట్లు సహా) మండబయట్లు కల్లములు వగైరా లోకల్ బోర్డులకు స్థిరముగా వప్పజెప్పుట, శిస్తు వసూలు చేయు కిస్తీలు జనవరి నెలనుంచి ప్రారంభించుట (5) గింజలు ధరలనుబట్టి శిస్తు నిర్ణయము చేయరాదు (6) శిస్తులు యిదివరకే హెచ్చుగా వున్న చోట రైతుయొక్క ఆర్థికస్థితి ప్రస్తుతరేటు పరిహద్దు గవర్నమెంటు వీనిని బట్టి తగ్గించుట (7) నీటివనర్లను జమీందార్లు మరమ్మతు చేయనపుడు పన్నులు నిరాకరణమునకు కూడ హక్కునకల్గి యుండుట (8) చరాస్తి జప్తు అధికారము తీసివేయుట (9) పట్టాలమార్పుదలలు, నమూజులు సదరు పట్టాదాఖలా భూమి ట్రాన్సుఫరు అయిన వెంటనే జమీందారు జర్గించవలసిన బాధ్యతను స్పష్టపరచుట (10) విధిగా పరిహద్దుల నిర్ణయము విముక్తము పర్వేయున్న 6 వ అంశములోని సూత్రము ప్రకారము శిస్తుల నిర్ణయయమున్నూ, ఉన్న శిస్తులను పునర్విమర్శనము చేయుటయు, జరుగుట, రయితు భూమికిగల హక్కు బాధ్యతను తెల్పురిజస్టరు ర్పచుట జర్గవలెను. (11) ప్రతి గ్రామములోను ఆయకట్టు భూమియొక్క వర్మితిని బట్టి పచ్చబీళ్లు కేటాయించవలెను. (12) పల్లపుఆయకట్టును జలాధారము యొక్క సప్లయికి మించివృద్ధి చేయరాదు (13) అడవులలో కొంతభాగము ప్రత్యేకించి అందు రహితుకట్టె పుల్లలు పశువులు మేత వ్యవసాయపు పనిముట్లు ఉచితముగా తెచ్చుకొను హక్కు (14) పంటలు పోయినప్పుడు రిమిషను యివ్వవలెను ఈ చట్టము క్రింద జర్పవలసిన గ్రంథములో ముఖ్యమైన అంశముల సివిల్ కోర్టుకే అధికార ముండవలెను. ఇందులకు సంచార న్యాయస్థానము యేర్పడి రహితుల గ్రామములోనే విచారణ జరుటమంచిది. (15) చట్టము క్రింద జర్పే వ్యవహారములలో స్టాంపుడ్యూటీ చాలా తగ్గించవలెను. (16) జమీందారు గ్రామములోనుంచి తీసుకొని వెళ్లు శిస్తులలో అధమము రూపాయకు 1అణా చొప్పున నైనను గ్రామస్థ నిధి నిమిత్తము సదరు పంచాయతీలకు గాని తాలూకా బోర్డుకుగాని చెల్లించవలెననియు మున్నగు సవరణలను సూచించిరి. యీసమస్య యొక్క ప్రాముఖ్యతను గమనించి సంఘశక్తి లేనట్టియు ఆర్థికదైన్యత వలన కృశీభూతు లైనట్టియు దరిద్ర నారాయణుని పూర్ణస్వరూపమైనట్టియు యీ జమీందారి రయితు యొక్క ఉద్ధరణకు యెల్లరును కృషిసల్ప వలసినదని ఉద్బోధించిరి. ఈ సవరణలను గూర్చి ఆంధ్ర జమీందారీ రయితుల సంఘపక్షమున ఒక ప్రకటనము త్వరలో ప్రచురింపబడనున్నదనికూడా తెల్పిరి. పిమ్మట శ్రీయుత బూరుగుపల్లి సూరన్నగారు శ్రీయుత కలిదిండి గంగరాజుగారు స్వాముఖవములో జమీందారీ రయితుల యిబ్బందులను గూర్చి ఉపన్యసించిరి.

# ఆంధ్రరాష్ట్రీయజమీందారీ రైతుమహాసభ, వేంకటగిరి.

బత్తెన పెరుమాళ్లనాయుడుగారి ఆహ్వాన సంఘాధ్యక్షకోపన్యాసము.

ఈ ఆంధ్రరాష్ట్రీయ జమీందారీ రైతుసభ ఆహ్వాన సంఘమువారి తరఫున యీ సభ కేతెంచిన సోదరప్రతినిధుల కెల్లగల హృదయ పూర్వకమైన స్వాగత మొసంగుచున్నాను. ఆంధ్రదేశపు జమీందారీరైతు లెల్లరును యేకముఖముగా క్రమపద్ధతిన సభ జరిగించుట యిదియే ప్రథమ దఫా అని చెప్ప వచ్చును. ఇట్టి సభ దక్షిణ దేశములో అనాది జమీందారులైన వొకరి ముఖ్యస్థానములో జరుగుట మిగుల సమంజసము.

## రైతు దుస్థితి.

మద్రాసు రాజధానిలో జమీందారీ పరగణా 215 భాగము ఆక్రమించుకొనియున్నది. అందుచే జమీందారీ రైతు యొక్క సమస్యలు అలక్ష్యము చేయదగినవి కావు. జమీందారీరైతు కష్టము గవర్నమెంటు రైతుకష్టములకంటె యెన్నో రెట్లు యధికముగా నున్నవి. జమీందారురైతు యెంత ఘోషించినప్పటికి సామాన్యముగా వినువారు లేరు. జమీందారు స్వయముగ చూచి తనబాధలను విన్నవించుకొనుట కడు దుర్లభము. వారు విశేషకాలం స్వస్థానమున నుండరు. దొరికినను సావధానముగా వినుట లటస్థించదు. విన్నను సకాలములో వుత్తర్వు చేయుట సంభవించదు. చేసినను ఆచరణలోకి వచ్చుట దుస్తరము. వచ్చినను చాలభాగము రైతుకు శ్రేయోదాయకముగా నుండదు. చాలా యెస్టేటులలో యేలాటి పద్ధతిన్ని యుండదు. దివాంజీగాని మేనేజరుగా పేరుమాత్రము ముండెదరుగాని వారికే యధికారమున్నూ వుండదు. వారుచేయునది యేమిన్నీ లేదు. సామాన్యముగా యేవిషయమైనను అతి స్వల్ప నౌకర్ల సలహామీద జరుగుచుండును. ఇట్టి యవస్థలను వోర్చి జీవయాత్ర చేయక దిక్కులేక చు నొకానొక రైయితు జమీందారుని వారి చేతులలో పడుకష్టములు వర్ణనాతీతము. బనాయింపు కేసులు బందెకష్టములు మొదలగు దండగములకు మితివుండనే వుండదు. శివిలు న్యాయము వొకానొకటి వచ్చినను సామాన్యముగా హైకోర్టువరకు

పోకతప్పదు. తమ అర్థాంగబలము యావత్తు అట్టి రైతుల యెడల కోర్టులలో వినియోగము చేయబడుచున్నది.

### పద్ధతి లేని రెగ్యులేషనులు.

ఇట్టి దురవస్థలకు ముఖ్యమైన కారణము జమీందారీ రైతులయందు గవర్నమెంటువారు ఉపేక్ష వహించి వుండుటయే! గవర్నమెంటువారు జమీందారులతో శాశ్వత ఫైసలా చేసికొన్నప్పటినుంచి రయితుస్థితి చక్కగా గమనించి యుండలేదు. రయితును చక్కగాను ప్రీతితోను చూడవలసినదిగా గవర్నమెంటువారు జమీందారులకు యిచ్చిన పట్టాలలో వొక షరత్తుగా చేర్చియున్నారు. అంతమాత్రముచే రైతును జమీందారు ప్రీతితో చూడడం తటస్థించినది కాదు. ఫైసలా కాలములో చేయబడిన రెగ్యులేషనులు రైతుకు తగిన రక్షణ నొసంగినవి కావు. భూమి తన స్వంతమనియు, రైతుకు అందు హక్కు లేదని భావించుటకు తొడంగెను. ఆ దురభిప్రాయము పోగొట్టుటకు 20 సంవత్సరముల తర్వాత వొక రెగ్యులేషను ప్యాసు చేయబడెను. కాని దానిని ఆచరణలో గమనించకయే యుండిరి. ఆ వెనుక 40 సంవత్సరములకు వొక చట్టమును నిర్మించినారేగాని, యెవరి హక్కులు యెంత, యెవరి బాధ్యతలెంత, నిర్ణయించియుండలేదు. ఆ కారణముచే రయితుకు జిరాయతీ హక్కు లేదనియు, భూమికి తాను సంపూర్ణమైన ఖామందు అని జమీందారు వాదము చేయగా వ్యాజ్యములు పెరిగి అపరిమితమైన నష్టము, క్షోభ కలుగజేసినవి. ఈరీతిని కొంత కాలము జరుగుతూ రాగా, యీ దేశపు వ్యవహారపు వైఖరి చక్కగా గ్రహించిన కొందరు హైకోర్టు జడ్జిల తీర్పుల ననుసరించి 1908 సంవత్సరములో ప్యాసు కాబడిన చట్టములో రయితుకువున్న హక్కు బాధ్యతలు కొంతవరకు నివారణ అయినవి. అయినను రయితుకు వుండవలసిన హక్కులు యావత్తు చట్టములో యిమిడి యుండలేదు. ఇప్పటికిని సందేహాస్పదమైన యంశములు చాలా అందు యున్నవి. అందుచే రయితు జమీందారు చేతులలో చాలా బాధలు పడుచూయున్నాడు. ఈ చట్టములో వున్న లోపములు బయలుపడి చాలా కాలము అయినప్పటికి ప్రత్యేక కమిటీలచే సవరణచిత్తు చట్టములు అప్పుడప్పుడు యీ 20 సంవత్సరములుగా తయారు చేయబడినను గవర్నమెంటువారు పూనిపనిచేయకుండుట మిగుల శోచనీయము. జమీందారీ రైతుయందు సర్కారువారు యెంతద్రుష్టివుంచినది యిందువల్ల స్పష్టము. ఇట్టి కాలయాపనవల్ల జమీందారు విజృంభించి, పేదవాడైన రయితును యణగ త్రొక్కి తన స్థానమును బలపరచుకొను మార్గములను సదా వెదకుచున్నాడు. గడచిన 20 సంవత్సరముల నుంచి గవర్నమెంటుకు ప్రజలకు మధ్య పెరిగిన రాజకీయ కల్లోలమును ఆధారము చేసుకొని తాము ప్రజలకు స్వాభావిక నాయకులమనియు యితరులు దేశద్రోహులనియు బూటకపు మాటలు చెప్పుచూ గవర్నమెంటును లోబరచుకొని కాలము గడిపిరి. ఇప్పుడు ప్రజాశక్తి దేశమంతట వ్యాపించిన కారణముచే ముప్పువాటిల్లు నను కలవరముతో తమకు సంరక్షణలు (Safegaurds) కావలెనని పరుగులిడుచున్నారు.

### రైతు సంఘ నిర్మాణావశ్యకత.

అపార ధనము, సంఘబలము, పలుకుబడి కలిగి, సర్కారువారు సహాయులుగా వుండెదరని చెప్పు జమీందారులు వొక వైపువున్నారు. రెండవ వైపున నిరంతరము దరిద్రదేవతతో పోరాటము సలుపుచున్నట్టియు, సంఘబలముగాని, పలుకుబడిగాని లేనట్టియు, సర్కారువారిని యెదిరించి కష్టముల పాలగుచున్నట్టియు రైతులు వున్నారు. ఈ ప్రదేశములో ముఖ్యమైన సమస్య యొకటి కాన్పించుచున్నది. రయితు లందరు తమతమ గ్రామములలో సంఘములు యేర్పరచుకొని ఆపై తాలూకా జిల్లాసంఘములు నిర్మించుకొని తమ యిక్కట్లు సభల ద్వారా వెల్లడిపరచుకొనుచూ తీవ్రమైన యాందోళనసల్పి సర్కారు యొక్కయు వారి యనుచరులైన జమీందారుల యొక్క దృక్పథము త్రిప్పుటానుటవలననే గాని యింకొక మార్గమున వీలగునట్లు కనుపించదు. కాంగ్రెసు తొలుకొల్ల కొలదిమంది సభగా వుండినప్పటికి యిప్పుడు దేశమంతటను ఆ సభయొక్క శక్తి వ్యాపించి యెంతపని చేయుటలేదు? అదేప్రకారము మనమును పట్టుదలతో కృషిచేసిన యెడల కార్యము సాధించగలుగుదుము. ఈ సంఘముల యేర్పాటునకు తోడు వార్తాపత్రికల ద్వారా మన కష్టనిష్ఠురములు యెప్పటికప్పటికి వెలిపుచ్చుట అవసరము. కొలదిదినముల క్రిందట యీ ముఖ్యోద్దేశముతో నెల్లూరుజిల్లా జమీందారీ రయితు సంఘమువారి తరఫున స్థాపించబడిన "జమీందారీరైతు" పత్రికకు తగిన ప్రాపకము కలుగజేసి, ప్రతి జమీందారీ గ్రామములో పది యిబ్బందులు ఆ పత్రికాముఖమున వెల్లడి పరుచుచూ, ఆ పత్రికకు నిక ప్రోత్సాహము యివ్వవలసినదిగా మనవి చేయుచున్నాను. ఈ విధముగా వెల్లడి చేయుటలో రయితులు తమ హక్కు బాధ్యతలు గ్రహించుటయు జమీందారులు రయితులు పడుకష్టములను గుర్తించుటయు యెప్పటి కప్పటికే జరుగగలదు. రయితుకు జమీందారుకు అందుచే వైషమ్యము తగ్గి యన్యోన్యత యేర్పడుటకు అవకాశము కలుగును, సర్కారువారును జమీందారు రయితు యొక్క నిజస్థితిని గ్రహించగలుగుదురు.

### అప్పుడు-ఇప్పుడు.

పూర్వపు జమీందారునికి యిప్పటి జమీందారుని నవనాగరిక లక్షణములు లేకుండినప్పటికి కొన్ని సుగుణములు మాత్రము వుంటూవుండినవి. స్వస్థానములు విడిచి పట్టణాంతరములకు పలుమారు వెళ్లకుండుట, ప్రయాణములు వగైరాయందు విశేష ధనము ఖర్చు పెట్టకుండుట, రయితులతో పలుమారు కలసి ముచ్చటించుట, రయితులకు అవసరమైనయెడ ఋణములిచ్చి నెమ్మదిగా వాటిని రాబట్టుకొనుట, రయితుల మధ్యవుండు తగాదాలను పరిష్కరించుట, యివి సామాన్య లక్షణములుగా వుండెడివి. ఇప్పుడు యీ లక్షణములు చాలావరకు నశించినవి. రైతుదగ్గర యేవిధమునైన శిస్తు వసూలు చేసుకొనుటయే తన ధర్మమని భావించుచున్నారు. రైతును కష్టపెట్టి లోబరచుకొంటేగాని తనకు బలము కలుగదని అనుచున్నారు. రైతుల మధ్య కల్లలు పెంచితేగాని తనకు సౌఖ్యము చేకూరదని తలంచెడి స్వభావము కొన్ని తావుల యుండియున్నది. ఇట్టి స్థితిలో రైతుకు జమీందారు నియందు యుండవలసిన ప్రీతిగౌరవములు పోతీగాపోయి యీ జమీందారులు యెందుకు వుండవలెను? వీరివలన ప్రయోజన మేమి? అను అభిప్రాయములు ప్రజలలో గాఢముగా బయలుదేరుచున్నవి. జమీందారులు తమ స్థానములను కాపాడుకొనుటకు తమ పూర్వికుల మార్గములు కొంతవరకు ననుసరించి మెలంగుట యుక్తము. ఈ సందర్భమున చరిత్రాంశములను వారు గుర్తుంచుకొని మనస్సున తెచ్చుకొన కోరుచున్నాను. ఫ్రాన్సు దేశము నందేమి, రష్యా దేశము నందేమి, సంభవించిన మహా విప్లవములకు ముఖ్యకారణమైనది వారు ముఖ్యముగా గమనించ కోరెద. ఆ దేశములందలి ప్రజలు నిరంతర దారిద్ర్య పీడితులై పన్నుల బాధకు ఋణముల బాధకు ఓర్వజాలకుండిన కాలములో ఐశ్వర్యముతో తులతూగుచుండిన ప్రభువులు వారిబాధలను గుర్తించక వారి మొరల నాలకించక యుండిన కారణముచే అప్పుడు విప్లవములు కలిగినవి. అట్టి మహాసంక్షోభముల కారణముచే యీ దేశమునకుకూడా తెచ్చిపెట్టకుండావుండు వుద్దేశము జమీందారుల హృదయములలో నాటియుండిన యెడల, వెంటనే తమ రైతులయందు సద్భావము వహించి తమ మధ్యవుండియున్న సమస్యలను పరిష్కరించుకొనెదరు; లేనియెడల దేశమునకు మహాపకార మొనర్చిన వారగుదురు.

### జమీందారీహక్కు—దానిస్వభావము.

ఈ దేశములో జమీందారులు పూర్వపు హిందూరాజుల కాలమునుంచి వుండియున్నట్లు చరిత్రవల్ల తెలియుచున్నది అప్పటినుంచి వారు తమకు వీలైనంతవరకు రయితు దగ్గరనుంచి వారు శాశ్వత ఫర్మానా పొందియుండినది లేదు. ఈ దినము ఒక జమీందారు మరుసటిదినము యింకొక జమీందారు ఈ విధముగా పలుమారు మారుచుండెడివారు. డబ్బుపాట యెక్కువ యెవరు పెట్టితే వారికి జమీందారీ దక్కుచుండెడిది. ఈ ప్రకారము జరుగుచురాగా బ్రిటిషు ప్రభుత్వమువారు జమీందారులతో 1802 సంవత్సరమునుంచి శాశ్వత ఫైసలా చేసుకొనుటకు దొడంగిరి. ఈ శాశ్వత ఫైసలా యొక్క ముఖ్య లక్షణములు యేవనగా:—

1. గవర్నమెంటుకు చెందవలసిన భూమి శిస్తులు జమీందారు వసూలుచేసి కొంతభాగము తాను నిలుపుకొని మిగిలిన భాగము పేష్కస్తీ రూపముగా గవర్నమెంటువారికి చెంద చేయవలెను. 2. ఈ పేష్కస్తీ మొత్తము మార్చుటకు వీలు లేదు. 3. జమీందారీలోని బంజరు భూములను సాగు చేయించి వాటి శిస్తును జమీందారు అనుభవింపవచ్చును. 4. జమీందారీ హక్కు వంశపరంపరగా అనుభవింపవలెను. పై లక్షణముల నాధారము చేసుకొని జమీందారులు తమ జమీనులను ఆచంద్రార్కముగా అనుభవించే హక్కు తమకు వున్నదని వాదము చేయుచుండగా, అట్లు అవిచ్ఛిన్నముగా అనుభవించే భావము యీ ఫైసలాలో లేదని కొందరు అభిప్రాయ పడుచున్నారు. శాశ్వతమనునది పేష్కస్తీమొత్తమునకు అన్వయించును గాని అసలు యేర్పాటుకు అన్వయించదని వీరి వాదము. అంతేగాక ఇప్పుడు చర్చింపబడెడు స్వరాజ్య ప్రణాళికలో స్వల్ప రయితులకు శిస్తు పూర్తిగా తీసివేయడం ముఖ్య సూత్రముగా పరిగణింపబడు నెడల జమీందారుల శాశ్వత ఫైసలాలకు స్థానమే యుండదని కొందరు వాదము చేయుచున్నారు. పై వాదలటుండనిచ్చి ప్రస్తుతము జమీందారీ గ్రామములలో రైతులు పడు బాధలు కొన్నిటిని ఇచ్చట వివరింపదగియున్నవి. (5వ పుట చూడుము.)

వెంకటగిరిలో జరిగిన సభలకు సంబంధించిన ప్రచురించుటకు వీలులేక పోయినందుకు చందా దారులు క్షమించుదురుగాక.

సంపాదకుడు.

# జమీందారీ రైతు

1931 సెప్టెంబరు నెల తే 19 ది.

శనివారము.

## వేంకటగిరి సభలు.

"జమీందారులు రైతుల బెదరించరాదు, వారి కోపమును రెచ్చగొట్టరాదు. త్వరపడుచో తమకు తామే వినాశనమును దెచ్చుకొనినవారగుదురు."

గొల్లపల్లి రాజాగారు.

సర్వేశ్వరుని కృపచే వేంకటగిరి సభలు నిర్విఘ్నముగ అనుకొన్న దానికంటె వేయి మడుంగుల వన్నెతో ముగిసినవి. నాయకులు లేనిదే జాతిరత్నములు మహోజ్వలములు కావు స్థానిక ధనికుల అవరోధ వ్యూహములతో గూడూరు మేజస్ట్రేటు 144 తో సభల చరిత ఆసేతు శైలాస పర్యంతము చర్చనీయాంశమై కీర్తిని గడించుకొన్నది. మహానాయకులు జవహర్‌లాల్ గారి పవిత్ర ఆశీస్సుల బొందినది. మండలవార్తా పత్రికలలో ప్రధానాంశమైనది. భీరువులై కుళ్లుచుండి రను ఇది స్వర్గ మనుచుండిన జమీందారీ రైతుల కార్యరంగమునకు దింపినది. ఈ మహా సహాయమునకుగా అధికారులు జమీందారులు వందనీయులు. మరియు కాలనుట్టిద్దిన ప్రపంచమంతయు ప్రజోద్యమము లచే అగ్నిపర్వతమహాజ్వాలా ఘాతముననో యనునట్లు రూపాంతరములై నూత్న తేజస్సులతో విరాజిల్లుచున్నవి. చదువుకొన్న వారి వాక్చమత్కృతిచే నడపబడుచుండిన భారత జాతీయత పల్లెటూరి రైతు భుజస్కంధములపై కీరసెట్టికొన్నది. ఇట్టి శుభ మయు సమయమున ప్రతినిధుల చర్చ సెట్టుకోదలచిన రైతుల అణచుశక్తి పుట్టియుండలేదు, ఇక పుట్టబోదు.

ఈ సభలు జమీందారీరైతు చరిత్రయందే ఘనతర ప్రధానములు. మధ్యవర్తులగు జమీందారుల ప్రభుత్వ సహాయముతో తుదముట్టించవలయునను మతమును సభలు నిర్దేశించుకొనుటచే, రష్యా, ఐర్లాండు, ఫ్రాన్సు, చైనాల గత చరితములు స్మృతిపథమునకు సెట్టుకొనివచ్చుచున్నవి. ఇది అఖండ త్యాగమును, ఆత్మబలిదానములనే కోరు ఉన్నతాదర్శము. రైతుల బాధ్యత హిమవత్పర్వత సదృశమైనది. వెనుకాడక ముందుకు నడచిననేగాని, కార్యసిద్ధి కలుగనేరదు. మొదటి పుంసు ఎస్టేట్సు ల్యాండు ఆక్టును రైతు వృద్ధికిమాత్రమే తోడ్పడునట్లు సవరింపజేసికొగలిగిన సర్వము ఉపశమింపగలదు. దీనికై మన రైతును యీ నిర్మిష్ట జమీందారీ పద్ధతికి వశపరచి ఇప్పటి అభాగ్యస్థితికి హేతువైన ప్రభుత్వమునే మనము వేడికొనవలయును. రాయభారముల నెరపవలయును. ముందు విషమఫలితముల లెక్కించక ప్రభుత్వము నిస్సహాయులగు రైతుల అభిమత ప్రార్థనముల కాలదన్నినచో ప్రజల రక్షణయగు కాంగ్రెసు మహాసభకే రైతు సంఘములు, సంపూర్ణమముల నొనర్పవలసెవచ్చును. రాజనీతి చతురతకు పేర్గాంచిన బ్రిటీషు ప్రభుత్వము పొరబడదని మా విశ్వాసము. ధనికులగు జమీందారుల మాట పురులలో బడిన తాబేదారుల చర్యల సమర్థింపనీక ప్రభుత్వము వారి పక్షమవలంబించి రైతును తుపాను పాల్జేయదని ఆశించుచున్నాము.

## వేంకటగిరి సభలపై ఆంక్ష.

ఒక ఆంధ్ర జమీందారుని నిరసనము.

"జమీందారులు త్వరపడుచో వారివినాశమును వారే ఆహ్వానించినవారగుదురు."

ఉత్తరసర్కారులందు సుప్రసిద్ధ జమీందారులు గొల్లపల్లి రాజాగారు వేంకటగిరి జమీందారీ రైతు సభానిరోధక ప్రయత్నముల నిరసించుచు యిట్లు వాకొనుచున్నారు.

వేంకటగిరియందు జమీను రైతు సభల నిషేధించిన వార్తల చాల భయముతో చదివితిని. ఎంతదుర్బలోద్యమమునైనను అరికట్టదలచుచో దానిచరమ ఫలితములు తీవ్రతమముగ పరిగణింపగలవు. ఇక ఆ ఉద్యమములో ప్రాగ్వేని ప్రజా సహాయముతో వారి ఆశయముల మార్ప యత్నించుటే ఆచరణయోగ్యమార్గము. జమీందారులు యిచ్చిపుచ్చుకొనే విధానమును అవలంబించిననేదప్ప, తీవ్రచర్యల వలన ఇది సమకూడజాలదు. జమీందారులు ఏకార్యము నకు గాని ముందు బాగుగ యోచించుట శ్రేయస్కరము. చరిత్రనువారు ప్రస్ఫుటముగ విలోకించవలయును. ప్రభుత్వమునకు సహాయకారిగానుండి అతిప్రాచీనమైన యీ జమీందారీ పద్ధతి క్రమేణా శిథిలమగుచుండుటను నేను గుర్తెరుంగక పోలేదు. ఇది ప్రాక్తన ధనికుల రాజ్యపద్ధతినుండి ఉద్భవించి తరువాత శతాబ్దములలో రేగిన తుపాను దెబ్బలకు ఓర్చియిప్పటికిగూడ నిలచియున్నది. ప్రతిదేశమునందును ఇది క్షీణించుటను మనము గాంచుచున్నాము. క్రూరతరముగ ఫ్రాన్సు, రష్యా, చైనా దేశములు జమీందారీ పద్ధతిని నిర్మూలించినవి. భారతదేశము యీ మార్గమును త్రొక్కవచ్చును, త్రొక్కకపోవచ్చును. ఇదంతయు జమీందారులమీదనే ఆధారపడియున్నది. వారు బెదరించరాదు, వారల కోపమును రెచ్చగొట్టరాదు. త్వరపడుచో తమకు తామే దెచ్చుకొను వినాశనమును గూర్చి యోచించమని నా సోదర జమీందారుల ప్రార్థించుచున్నాను. మన పెద్దలు స్థాపించిన యీ అవశిష్టభాగములను అనుచరుల సుహృద్భావముచే కాపాడుకొనుచున్నాము. జమీందారులమధ్య రైతుల మధ్య పూర్వము స్నేహపూర్ణ అన్యోన్య సంబంధములుండినవి. అందుచే జమీందారుకి ఆపదలందు గొప్ప సహాయమును రైతులు చేయుచుండిరి. దీనికి ప్రతిఫలముగా రైతు సమస్త కోర్కెలు తీర్చబడుచుండినవి. ఇప్పుడు జమీందారీపద్ధతిని నిలుపదలచుకొన్నచో మునపటి సద్భావముల మరల నెలకొల్ప వలయును. సమయమునకు తగినట్లు మనము మెలగవలయును. మన కష్ట నిష్ఠురములను ప్రజాసంఘముల ఎదుటబెట్టి గాంధి మహాత్మునివంటి నాయకుల సహాయముతో అనుకూల పరిష్కారములను బొంది మనలను మన సంతతిని వినాశనం నుండి రక్షించుకొందము.

## జమీందార్ రైతుల కష్టములు.

1. జమీన్ గ్రామములలో శిస్తు గవర్నమెంటు గ్రామములలో శిస్తుకంటె రెండున్నరెట్లు కట్టు బాకీ. పైనుబట్టి శిస్తు జమీన్ గ్రామములలో విధించియున్నారు. కొన్ని స్థలములలో తమలపాకు తోటలకు యెకరము 1 కి రు 30-0-0 శిస్తు వసూలు చేయుచున్నారు.

2. శిస్తు వసూలు చేయుటలో రైతుకు జమీందారు యెక్కువ నష్టము కలిగించుచున్నారు. యే సంవత్సరము శిస్తు మొత్తం ఆ సంవత్సరాంతములోపల నిర్ణయించనందున ఆ శిస్తు మొత్తం యావత్తు చేబాకీగా ఆ సంవత్సరం వసూలు కాదు. ఈ నిల్వ శిస్తును 3 సంవత్సరములలోపల కాలదోషము కలుగకముందే రయితుకు బాకీ సంగతి తెలియజేయక యే దావాలు జరిపించి స్వల్ప బాకీలకు యెక్కువ ఖర్చులు పెట్టి రయితుల దగ్గర వసూలు చేయుచున్నారు. ఈ విషయములు రివిన్యూ ఉద్యోగస్థులు అయినను చక్కగా గమనించకను చట్టసూత్రములను అనుసరించకను దావాలను తీర్మానించుచున్నారు.

3. విడిభూములను జమీందారు తన స్వంత ఆస్తిగా భావించి కొన్ని గ్రామములలో గొప్ప ఖరీదులకు విక్రయించుచున్నారు. అట్లు విక్రయము చేయక నిలిచియున్న భూములను ప్రతిసంవత్సరము వేలము పాటపెట్టి కవులుకు ఇచ్చుచున్నారు. ఆ కవులు తీసుకొనువారు ఆ గ్రామ రయితులలో నొకరుగా వుండినా యుండవచ్చును. కాకపోయినా పోవచ్చును. గ్రామరైతు కానివారు పాట పెట్టినప్పుడు గ్రామములోని రయితుల కాన చెప్పుటకు వీలులేదు. ఆ పాటదారుడు కోరు షరతులకు లోబడవలెను, లేదా కంచె వదలుకొనవలెను. సర్కారు గ్రామములలో వుండు కంచెల వ్యవహారము పద్ధతికి దీనికి యెంత వ్యత్యాసమున్నది చెప్పవలెనా?

చెర్వుతొట్టు భూములను జమీందారు తన స్వంత భూమిగానే యెంచి రయితు పశువులను యెంతమాత్రము వాటిలో ప్రవేశించనివ్వడు. ఒక్కొక్కప్పుడు ఆ భూములలో పైరు వేయించి అనుభవించుచుండెను. గవర్నమెంటు గ్రామములందలి చెర్వుతొట్టు భూములను రయితు నిరాటంకముగా అనుభవించు హక్కు కలిగియున్నాడు.

4. పట్టాదారుడు 50 సంవత్సరముల క్రిందట చనిపోయినప్పటికి అతనిపేరు లెక్కలలోనుంచి తొలగింపకనే యుండును. భూములు విక్రయమైనప్పటికి విక్రయదారుని పేరు లెక్కలలోకి సామాన్యముగా రాదు. ఈ పని తాను చేయవలసినది కాదని జమీందారు దలచినట్లు వున్నది. పట్టామార్పులు చేయనందువల్ల అనుభవదారుడు శిస్తు చెల్లించక వుండడం, పట్టాదారుని దగ్గర బలవంతముగా శిస్తు వసూలు చేయడం యేర్పడుచున్నది.

5. ఇస్తిఫాలు, వీటిని గురించి వచ్చిన అర్జీలు 3, 4, సంవత్సరముల వరకు విచారణ కాకుండానే నిలిచిపోవుచున్నవి. రయితు భూమి వదలినను శిస్తు తప్పదు. కోర్టులో దావా చేసి అయినను శిస్తు రాబట్టుకొనబడును.

6. అన్నిటిలో ముఖ్యమైనవి చెరువులు మొదలగు జలాధారములకు మరమ్మతు చేయక నిలిపివుంచుట. ఈ విషయమును గురించి గవర్నమెంటువారు జమీందారులకు అనుకూలముగ చట్టము చేసి వుంచినందువల్ల రయితు పడు కష్టములు చెప్పశక్యము కాదు. అమలులోవుండు చట్టము ప్రకారము, మరమ్మతు చేయదగియున్నదని రయితును జమీందారునకు ఇద్దరికిని లాభకరము అని విచారణలో యేర్పడ్డ తర్వాత, జమీందారు అట్టి మరమ్మతును చేయనియెడల రయితులు ఆ మరమ్మతును చేయించి అందుకగు ఖర్చును రాబట్టుకొనవచ్చును. ఇంతకంటె మరియొక అన్యాయపద్ధతి వుండబోదు. రయితులు మరమ్మతు చేయించడం, జమీందారునివల్ల తర్వాత ఆ ఖర్చు రాబట్టుకొనడం! ఇవి స్వల్ప మరమ్మతులు అయిన పక్షమున యేలాటి కష్టముండదు. గొప్ప మరమ్మతులు చేయవలసినప్పుడు రయితులకు సాధ్యమగునా? సర్కారువారు తమ గ్రామములోని చెరువుల మరమ్మతును పూర్తి ఆ గ్రామ రయితులమీద వదలివేసియున్నారా? జమీందారు రయితు అయినమాత్రముననే రయితుస్వభావము, హక్కులు బాధ్యతలు మారునవా? గవర్నమెంటువారు జమీందారునకు తమయందు హక్కు బాధ్యతలు పంచజేసియున్నారు. గనుక ఆ హక్కు బాధ్యతలు గవర్నమెంటు ఏజంట్లు అయిన జమీందార్లు సరిగా నిర్వర్తించనప్పుడు న్యాయదృష్టితో పరిశీలించిన యెడల మొదటి దాతైన గవర్నమెంటువారే ఆ భారము వహించవలసివుండును. అందుకు విరుద్ధముగా నుండు చట్టము చట్టమనిపించుకొనదు.

7. శిస్తు రెమిషన్ యెటువంటిదో జమీన్ రయితు యెరుగడు, ఎప్పుడైన రెమిషన్ పొందునెడల అనిశ్చిత సందర్భముల ననుసరించి పొందిన బహుమానముగా యుండును గాని వొక పద్ధతి ననుసరించి పొందినది కాదు. సామాన్యముగా అతివృష్టిగాని, అనావృష్టిగాని, రయితు శిస్తు చెల్లించితీరవలెను.

8. చెరువులను యేలాటి వృద్ధిచేయకయే ఆయకట్టును అపరిమితముగా పెంచి యెక్కువ శిస్తు రాబట్టుకొనుటయే తమధర్మమని కొందరు జమీందారులు తలంచుచున్నారు. గవర్నమెంటువారు నూతనముగా చట్టనిర్మాణసభలో ప్రవేశపెట్టిన బిల్లులో యీ సవరణయున్నది. ఇదివరలోనే చాలవరకు ఆయకట్లు మితిమీరి పెరిగియున్నవి గాన యీ సవరణ రయితున కేమాత్రము మేలు చేయజాలదు. రయితునకు మేలు చేయవలెనన్న, చెరువుయొక్క తాఖత్ (Capacity) బట్టి ఆయకట్టును నిర్ణయించి యింటివల పెరిగిన ఆయకట్లును అవసరమైనచో తీసివేయ్యవలసివుండును.

ఇక ఇట్టివి లెండోప తండములుగా జమీందారీ రయ్యతుల యార్థికస్థితి విచారించుటకు యేర్పాటు కాబడిన కమిటీ రిపోర్టు వచ్చినప్పుడుగాని ఆ కష్టములు యేవైనవి పూర్తిగా తెలుసుకొనుటకు వీలు వుండదు. ఆ కష్టములు బైట పడ్డప్పుడు జమీందారులును సుహృద్భావముతోను, విశాలదృష్టితోను వాటిని పరిశీలించి, తమకును రయితులకును మధ్య వుండు అగడ్తకు తగిన వారధిని నిర్మించుట మిగుల వుత్తమము; లేనియెడల తాముగాని రయితుగాని సౌఖ్యము ననుభవించుటకు వీలుండదు.

దేశసేవా తత్పరులును, నిరంతర కార్యార్థిలాషియు, ప్రజాహితైక కార్యదీక్షా పరతంత్రులును, స్వార్థత్యాగియు, విద్వాంసులును, విదేశములలో సంచారము నొనర్చి యెక్కుడు పరిజ్ఞానము గడించినవారును, నగు శ్రీ గోగినేని రంగనాయకులుగారు మనకు యీ సభకు అధ్యక్షులుగా దొరకుట మన అదృష్టమని చెప్పకతప్పదు.

## ఆంధ్రరాష్ట్రీయ జమీందారీ రైతుమహాసభ, వేంకటగిరి.

### ప్రొఫెసరు గోగినేని రంగనాయకులుగారి అధ్యక్షోపన్యాసము

సోదరరైతులారా!

ఈ దినము ఆంధ్ర జమీందారీ రైతులకు బహుసుదినము. రైతుసంఘముల బెట్టుచు, రైతాంగమును బలపరుప బ్రయత్నించు నాయకులకు నిన్న మొన్నటి వరకు జమీందారీ రైతుల యుద్యమము యొక్క ప్రాముఖ్యత తగినట్లు గోచరింపకున్నను, ఈ దినమాత్రము ఈ సభావరణమందు చేరిన రైతులగాంచిన పిమ్మట అందరికి ఆంధ్ర దేశమునం దొక గొప్పతేజము శక్తి యుద్భవించినదనియు, ఒక గొప్ప రైతాంగపుశాఖ వికసించ మొదలిడినదనియు, అనేకజిల్లాలకు చెందిన ఇప్పటివరకు మూగయెద్దులా యనిపించిన రైతులెల్లరు, వాక్స్వాతంత్ర్యమును, భావస్వాతంత్ర్యమును పొందుచున్నారనియు తోచుచున్నది. స్వరాజ్యమొచ్చుటకు ఇక నెంతోకాలము పట్టదు. స్వరాజ్యము కల్గినప్పుడు సాధారణరైతులు, అందుముఖ్యముగా జమీందారీరైతుల స్థితిగతు లెట్లుండునో విచారించిన ఆశకల్గుటకుమారు, నిరాశ యుద్భవించుచున్నది. క్రిందటి పదిరెండువర్షముల నుండి కల్గిన రాజకీయానుభవమువలన రైతులు, కూలీలు, రాజ్యాధికారమును పొందుటకుమారు, జమీందారులు ధనాఢ్యులచే రాజ్యము చేయుచున్నట్లు తెలియుచున్నది.

తాలూకా, జిల్లాబోర్డులు శాసనసభల విషయము విచారించినను, దాదాపు సగభాగము జమీందారులు, ధనాఢ్యుల చేతిలోనికే పోయినవి. ఇక రైతులకు కల్గిన క్రొత్త హక్కు లేవి?

6-వ పుట చూడుము.

పీడ్లహక్కు కల్గినందువలన, అభ్యర్థులుగా నిలువబడు హక్కు గల్గుటచే జమీందారీపార్లిమెంట్లవు రైతులకు, ఉపాయములు, లాభములు హెచ్చుగ టనిమాట, కష్టము లనేకములు కల్గినవని తెలియు చున్నది. జమీందారునకుగాని, వారిచే యాపేక్షింపబడిన అభ్యర్థికిగాని, ఆయా జమీందారులకు కిందనైన రైతులు తమ వోటులనివ్వ కుండిరా, వారందరు "అవిధేయులు"గా పరిగణింప బడుచున్నారు. తమ జమీందారు యొక్క యిష్టములేనిదే, అభ్యర్థిగా నెవరో ఆయనను వ్యతిరేకించి, పోటీ మెంబరుగనుచో, ఆ రైతు తానెంత గౌరవనీయుడైనను; గొప్పవాడైనను, "అవిధేయుడు"గా పరిగణింపబడవలసినదే! కొన్నిట్లు అసెంబ్లీలవలనే లీగ నిరయత్నాకారమైన కొంత వరకు రైతులు బ్రతికిపోయెడివారేమోకాని, లోకలుబోర్డులలోనికి జమీందారులే వచ్చి దానికి సంబంధించినంతవరకు తమ యధికారముల చలాయించ మొదలిడుటచే, రైతులకేవిధమగు రాచకీయ స్వాతంత్ర్యము కల్గుట లేదు. స్వరాజ్యమే వచ్చుచో, జమీందారీరాజ్యము రాదా యనిపించుచున్నది.

## బందెలదొడ్డిలో నుంచిన పశువు.

జమీందారీ రైతుల కన్ని వైపులను నిర్బంధములే కలవు. స్వాతంత్ర్యము వారికి సూన్యమైనది. భూముల సాగుచేసి కొందమనుకున్న భరింపరాని కిస్తులు చెల్లింపవలయును. తమభూమిలో బావులు త్రవ్వుకొని, తోట పంటలు వేసిన యధిక కిస్తులు. ఎండా కాలమందెప్పుడో యగత్యమగునప్పుడు చెరువు నీరు కొంచెముగా పెట్టుకొందమన్న సంవత్సరమునకు ముందుగా, జమీందారుగారి అనుమతికొరకు వ్రాయవలసియుండును. అనుమతి సకాలమునకు రానిచో ఇబ్బడికొట్లు చెల్లించవలెను. మాగాణిభూమిలో రెండవపంట వేసిన ప్రత్యేక కిస్తు. పంట పండకపోయి నష్టమొచ్చినచో, కిస్తు మాజరాకు ప్రత్యేకపు మామూళ్లు, సలాములు, తిరుగులాటలు, పశువుల మేపుకొనుటకై, కంచెలు, మందబయిళ్లు వగైరాలు కావలెనన్న గ్రామగ్రామముల మధ్య పోటీలు రాకుండ, మామూలుగానున్న కిస్తు హెచ్చుగానుండా సకాలమునకే కిస్తు తీసుకొని కంచెల రైతుపరము చేయించుకొనుట కెన్నో తిప్పలు పడవలసి యున్నది. బకాయిపడిన కిస్తులకై వ్యాజ్యములు పడకుండ, పడిన వ్యాజ్యముల డిక్రీలు అమలు జరుపకుండ, అమలు జరిపింపబడిన డిక్రీలకుగా కొట్టివేయ బడిన భూములనుండి తమ్ము తరిమివేయ కుండ చేసికొనుటకు, ఎంతమంది యుద్యోగుల కెన్ని మామూళ్లు, ఎన్ని మామూళ్లివ్వవలసి వచ్చుచున్నదో, జమీందారుల కెంతవరకు లొంగవలసి వచ్చుచున్నదో, భగవంతునికే యెరుక. జమీందారీరైతు దొడ్డిలో పెట్టి తాళము వేసిన పశువు దుస్థితిలోనే లేదా! ఇన్ని తంటాలకు తోడు లోకలుబోర్డులు, శాసనసభలు, జమీందారుల హస్తగతమగుచో, ఇక జమీందారీ రైతుల కేవిధమగు స్వాతంత్ర్యము కల్గును? స్వరాజ్యమొచ్చిన వారి కేవిధమగు లాభము కల్గును? ఏది కావలెనన్నను (కోర్టులో, కాలువలో, పంటలలో, చెరువులో, మార్కెట్లో, రైల్వేలో, కమామసులో, అడవిలోని కట్టెలో, ఆకో, కలపో, పశువులకు కంచెయో, అప్పుల తీరుబడియో, వ్యాజ్యముల పెత్తనమో యుటయో, మట్టికిగాని. రాతికిగాని. పన్నులపనో, పంటల నష్టమానూన్యటయో, కిస్తుల తగ్గించుటయో, గుడదు హెచ్చింపకుండుటయో) జమీందారీ రైతు, జమీందారుయొక్క కృపాకటాక్ష వీక్షణములతోడ నాధారపడవలసి వచ్చుచున్నదే! ఎటుల యీ సంకటముల యీ నిర్బంధముల త్రెంపుట, ఎటుల నిస్సహాయతను పోద్రోలుట!

## ఎస్టేటు విషాద స్థితి.

ఇన్ని విధములగు నిర్బంధముల కొప్పుకొన్నను, మనరైతుల కేవిధమైన లాభము, సుఖము కల్గించుటకేమైన యీ జమీందారులు ప్రయత్నించుచున్నారాయన్న, 'లేదు, లేదు, లేదు' అను సమాధానము, అన్నియెడల కానవచ్చుచున్నది. తమ ప్రజలు బాగుపడుటకై శాసనసభాసహాయముచే అప్పులభారము తగ్గించుటకుగాని, సహకారోద్యమము వృద్ధియగుటకుగాని, వ్యవసాయపద్ధతులు, లాభకరముగా నుండునట్లు మార్చుటకుగాని, వాణిజ్యవ్యాపారముల విజృంభించునట్లు చేయుటకాని, క్రొత్త యిరిగేషను ప్రాజెక్టుల పెట్టించి గొప్పతటాకముల త్రవ్వించి, నూతన వ్యవసాయ పరికరముల తెప్పించి, మరియేవిధముగాగాని, జమీందారులు సాహాయ్య పడినది లేదు. తుదకు తమ సొత్తుగాయున్న తమ జీవితముక కాధారమైన, తమ హోదాలకు జీవకర్రగానున్న తమ యెస్టేటులనైన బాగుచేసికొనయన్న, ఆ పాపము కట్టుచున లేదని సమాధానము మీరిచుచున్నారు. ఎచ్చటియేరు లన్నె పెద్దదోవలం బోవుచున్నవి. ఎక్కడి ఆనకట్టలక్కే మరమ్మతులు లేక యున్నవి. ఎచ్చటి కాలువలక్లే, ఏరువలె, దారులుత్రిప్పి, వంకలు తిరిగి, దరిదాపు లేక నాధుడులేకున్నవి. ఎక్కడి చెరువులక్లే, మరమ్మతులు లేక, మెరక తెగ్గి, తూములుపోయి, కట్టలుజారి, నీరును పట్టిపోయి, నష్టపెట్టుచున్నవి. ఇటుల నన్ని విధముల జనసంకపు జీవితము నడపుచుండుటయేగాక చేరికాని పెత్తనముల నొకదానిపై నొకదాని పెట్టుకొనుచు, రైతుల ప్రాణముల తీయుచున్న యీ జమీందారీ పెత్తనమెందులకో తోచకున్నది.

## బ్రిటిషు ప్రభుత్వపు బాధ్యత.

మనకిన్ని యిక్కటులు కల్గుటకు, కారకులు బ్రిటిషు ప్రభుత్వము. అదివర కెప్పటినుండో, జమీందారులు, చిన్నచిన్న దేవరలుగాయుండి ప్రజలపీడించుకొని తినుచున్నను వారందరికి శాశ్వత పట్టాల నొసంగి, వారికిగల జమీన్ భూములపై సర్వాధికారములనిచ్చి, వారిని రక్షించి, మనల నిర్బంధించి అన్ని విధముల నిరుపయోగమే కాక, నష్టదాయకమగు నీ జమీందారీ పరిపాలనను మన నెత్తిపై పెట్టిన దీ ప్రభుత్వమే! దయతలచి కొందరికి, భయపడి కొందరికి, లంచములగొని కొందరికి, దున్నసల లొంది కొందరికి, చెప్పరాని పనులకై కొందరికి జాగీరులు, జమీందారీలు వెనుకటి రాజులు ఇప్పటి బ్రిటిషువారిచ్చిరి. ఇటుల చేయుట నోరులేని గొర్రెపిల్లను కసాయి తోడేలున కప్పగించుటయేకదా!

భూములు సరిగా సాగగుటకంత తటాకములు, కాలువలు, ఆనకట్టలు సరియగు స్థితియందుంచుటకు వృద్ధిపరచుట కెంత, పంటలు నష్టమైనప్పుడు కిస్తుమజరాలకుగాను కొంత, వ్యవసాయాభివృద్ధి కల్గించుటకుగాను యింత అని జమీందారుల కిచ్చు సంవత్సరాదాయములో ప్రత్యేక భాగముల నేర్పరచి రైతుల యభివృద్ధి సక్రమముగా జరుగునట్లు యే మాత్రము ఈ బ్రిటిషు ప్రభుత్వము చేయలేదు.

## ఎస్టేట్సు చట్ట ఫలములు.

తానుచేసిన దుర్మార్గము త్వరలోనే బ్రిటిషు ప్రభుత్వమునకు తెలిసివచ్చినది. జమీందారులు, విచ్చలవిడిగా తమకు స్వాధీన పరుపబడిన రైతులను పీల్చిపిప్పిచేయుచున్నారని గ్రహించిరి. దీనికై దారిలేక యలమటించు యీ రయితుల రక్షించుటకే, మద్రాసు ప్రభుత్వమువారు యితర రాష్ట్రీయ ప్రభుత్వములవలెనే, తగు శాసనమును, చేయతలపెట్టి అనేక భగ్న ప్రయత్నములైన పిమ్మట, 1908 సంవత్సరమునందు, ఎస్టేట్సు ల్యాండు ఆక్టును ప్యాసు చేసిరి. ఆ శాసనము చేయుటలో మూడు ముఖ్యాంశములు తేలినవి. ఒకటి, తమ స్వతః శక్తి వలన సంపాదితమైనవిగాక, బ్రిటిషువారి యౌదార్యమువలను బ్రిటిషు ప్రభువుల పొరపాటువలన, తమకీ జమీందారీలు కలిగినవని జమీందారులకు ఘట్టిగా నచ్చచెప్పబడెను, రెండు, తమ యిచ్చవచ్చినట్లు, తమ కప్పగింపబడిన రయితుల నిక్కట్టులం బెట్టుట తమకు ధర్మము లేకపోగా శక్తియుండుట ప్రభుత్వమున కిచ్చగింపు గాదు. మూడు, జమీందారీలు, ఆయా జమీందారుల కివ్వబడినను రయితుల భాగ్యభోగములు వృద్ధిబొందుటకై సకల ప్రయత్నముల చేయు ధర్మము, రయితులు జమీందారులనుండి బాధలు పడకుండునట్లు చేయు ధర్మము బ్రిటిషు ప్రభుత్వమందున్నది.

మదరాసు రాజధానియందు, అందు ఆంధ్రదేశమున, జమీందారు లనేక విధముల ఆదేపనిగా తమ రయితుల నెట్లు యిబ్బందుల పాలు చేయుచున్నది ప్రభుత్వమునకు తెలిసియేయున్నది. ప్రతివత్సరము ఎస్టేటు లాండు ఆక్టు యే విధముగ పనిచేయుచున్నది తెల్పుట కొక రిపోర్టును ప్రభుత్వము ప్రచురించుచున్నది. అన్ని తెలిసియు, తనకు రావలసిన యెబ్బది లక్షల రూప్యముల మాత్రము దిగమ్రింగి, జమీందారులకు ఒకటిన్నర కోట్ల రూప్యముల రయితుల ధనమును ధారవోయుచుచు మిన్నకుండుట ప్రభుత్వ ధర్మమా? ఇరువదిమూడు సంవత్సరములనుండి మనము పడు బాధలను పెడచెవిని బెట్టి, ఏ సాధారణ మార్పుల జేయుటలో, చిన్న సవరణ బిల్లును శాసన

పద్ధతియందు ప్రవేశపెట్ట జూచుచున్నది. జమీందారు రయితుల క్షేమార్థము ఈ శాసనసభయందు ప్రాతినిధ్యముగాని, ప్రాముఖ్యతగాని లేదు.

## రైతులు ప్రభుత్వము నడుగు ప్రశ్నలు.

జమీందారులకిచ్చు శిస్తులకు ప్రతిఫలము మన కేమి రావలెను? ప్రభుత్వమునకు కెందు పేష్కషు ధనమును బదులుగా మన శిలాధములను ప్రభుత్వము కలుగ చేయుచున్నదా? సర్కారీ భూములనుండి వచ్చు శిస్తులను ప్రభుత్వము గరిగి ప్రజాభివృద్ధికై ఖర్చుపెట్టుచుండ మనభూములపై వేసి వసూలు చేయబడు శిస్తుల నేల ప్రభుత్వముచే నియమింపబడిన జమీందారులు తమ స్వంత సొత్తుగా, ఆదాయముగా భావించుకొనవలెను? ప్రజలు చెల్లించు శిస్తు ప్రజాభ్యుదయమునకై ఖర్చుపెట్ట బడుటకా, ప్రత్యేకముగా కొందరు వ్యక్తులు సౌఖ్యపడుటకా? జమీందారీ భూములన్నియు జమీందారుల సొత్తని నిర్ణయించుటకే బ్రిటిషు ప్రభుత్వమున కెవ్వరిచ్చిరి యధికారము?

జమీందారులు సరకారు ఇర్రిగేషను డిపార్టుమెంటు వారు నిర్వర్తించు ధర్మములనైన పాటించుచున్నారా? లేదు. లేదు, డి. పి. డబ్లుయు. వారు ఒక్క నెల్లూరుజిల్లాలోనే తమకున్న 374 ప్రాజెక్టులకుగాను 1930 సంవత్సరమున రు 55,504 లు ఖర్చుపెట్టిరి. ఇటులనే ప్రతి సంవత్సరము ఖర్చుపెట్టుచున్నారు. ఈ జిల్లాలోనున్న జమీందారులందరు. సుదకే మొత్తములో సగపు మొత్తమునైన ఖర్చిడిరా? తమ చెరువులు, కాలువలు, ఆనకట్టలు బాగుపడుటకు ప్రభుత్వపు డిపార్టుమెంటువారి ధనమును సరిగా ఖర్చిడుటను తగు భద్రకరమగు యేర్పాటులు కలవు. జమీందారీ వర్కున్ను సరిగాచేయించు యేర్పాటులు కలవా? ప్రభుత్వపు కంట్రాక్టు డబ్బు సత్వరముగా చెల్లింపబడును. కాని జమీందారీ కంట్రాక్టరులెల్లరు సకాలమునకు చెల్లుబడి లేక యేడ్చుచున్నారే? వరదల వలనకాని, మరితర కారణముల వలనకాని, ఇర్రిగేషను వర్కు నష్టపడినచో, ఇర్రిగేషను డిపార్టుమెంటువారు సకాలమున బాగుచేయించుచున్నారుగదా, జమీందారు లట్టిపని యెప్పుడైన చేయించిరని చెప్పగలరా? తమ యిర్రిగేషను వర్కున్ను బాగుచేసి, వాని క్రిందనున్న ఆయుట్టుకను వృద్ధిపరచి నీటిసప్లై జరుగుటకు తగు జాగరూకత యిర్రిగేషను డిపార్టుమెంటు తీసుకొనుచున్నది కాని, జమీందారు లెవరైన యట్టి ప్రయత్నముల చేయుచున్నారా? ఇట్టి పరిస్థితులందు మాగాణి ప్రాజెక్టుల సుస్థితియందుంచలేని జమీందారులనుంచుట యెందులకు! తనకు నిర్ణయించినపనిని చేయనిమాపటీని యెటుల డిస్మిస్ జేయుచున్నారో అటులనే తమ విధ్యుక్తధర్మమును నిర్వర్తించని జమీందారుల నేల నిలబెట్టుట?

మేలుచేయకపోతే మానె, కీడైనచేయవద్దని లక్షల కొలది జమీందారీ రైతులు మొరబెట్టుచున్నారే? తమ స్వత్వముల నిలబెట్టుకొన సభలు జేసిన, సంఘముల స్థాపించిన, అవిధేయులయ్యెదరు. తమ చెరువుల బాగుచేయుమని అర్జీలు పెట్టిన, తమ శిస్తుల తగ్గించమన్న, హెచ్చుచేయబడిన శిస్తుల నెదిరించిన, మామూళ్లకై పోరాడిన, అన్యాయపు వ్యాజ్యములకు అడ్డుపుల్లలు పెట్టిన, రక్షణకై కలెక్టరులగాని, మాజిస్ట్రేటులగాని, ఆశ్రయించిన అవిధేయులయ్యెదరు.

## అడవుల పరిపాలనము.

బ్రిటిషువారి పరిపాలన చాల లోపభూయిష్టమని అందరికి తెలసినదే. ఫారెస్టు యుద్యోగులు నిరంకుశముగా అనేక దుర్మార్గముల జేయుచున్నారని మనెరుగుదుము. కాని, ఆఫారెస్టు ప్రభుత్వమును విమర్శించుటకు మద్రాసు శాసన సభకలదు. త్వరలోనే ఆడిపార్టుమెంటుకూడ మంత్రుల యాధీనము కానున్నది. కాన, ప్రజలకా ప్రభుత్వవిధానముపై యధికారము కలుగనున్నది. జమీందారీ యడవుల విస్తీర్ణము, మన యాంధ్రదేశమందే, కోటి యకరములకు మించియున్నను ఆ యడవులందు రైతులకుండు యవసరము హెచ్చైనను, ఆ యడవుల పరిపాలన యేమాత్రమైన ప్రజాభిప్రాయము ననుసరించి జరుగుటలేదే? జమీందారుల నిరంకుశాధికార మాయడవులపై యడ్డులేక సాగుచున్నది. ప్రభుత్వపు టడవులందు కల్గుచున్న యిబ్బందులు ఈయడవులందు రైతులకు కల్గు చిక్కులముందు సరిరాకపోవుచున్నవి. ప్రజాభిప్రాయమును లక్ష్యించి, దాదాపు కోటి యకరముల ఆ విస్తీర్ణపు యడవుల ఫారెస్టు పంచాయతీలకు వశపరచిరి. ఇప్పటికి దాదాపు 1200 ఫారస్టు పంచాయితీలు కలవు. ఈపంచాయితీలు, రాజధాని మొత్తముమీద పదిలక్షల శిస్తుమాత్రము ప్రభుత్వమునకు చెల్లించుచున్నవి, కొలదికాలములో, గ్రామపంచాయతీలవన్న సర్వస్వాతంత్ర్యములు ఈపంచాయతీలకు కలుగనున్నవి. ఇటుల ప్రభుత్వపుటడవుల గూర్చి రైతులయొక్క పశుపోషణకై వంటచెరకుకై వలయు యడవులను స్వాధీనము జేయుచుండ, మన జమీందారులు, తమయడవుల స్వంతసొత్తుగా పరిగణించుచుండుట న్యాయమా? ఈయన్యాయమును జూచియు జూచనట్లుండుట ప్రభుత్వధర్మమా?

## ప్రభుత్వ ధర్మము.

జమీందారులు రైతులకు పెట్టు కష్టములలెక్కింపదరమా? అవిధేయులగువారి పశువులు అడవులకు పోవ వీలులేదే? మితిమించి స్వంతదొడ్డిలోనున్న పశువుల, తమ అడవులలో జొచ్చినదను నెపముపై పశువులదొడ్డి యందు బెట్టుట, అడ్డగించిరను నెపముపై క్రిమినలు చార్జీలుబెట్టుట సర్వసాధారణమైనదికదా? అడవిఫీయు హెచ్చుడుగా కల్గిన గ్రామములకు, కంచెలివ్వక ఎన్ని యిబ్బందుల కల్గించుచున్నారో, కోర్టువారికి కలెక్టరులకు తెలియదా? గ్రామసామీప్యములోనున్న కంచెలను తమకివ్వక, తమ పశువుల కికనేవిధముగ యాధారము లేకుండుటవలన ఎంతమంది రైతులు బాధపడుచున్నారో కదా? ఇట్టి దుశ్చేయములగు దుర్మార్గముల రూపుమాపుట, ప్రభుత్వము ధర్మకాదా? తానెట్టి సదుపాయముల రైతులకు కల్గించుచున్నదో ఆసదుపాయములనైన, జమీందారులు తమ రైతులకు కల్గించునట్లు చేయుటనైన, అరకోటి రూపాయల భృతిబొందుచున్న ప్రభుత్వపు ధర్మము కాదా?

## నాశన కారులగు వ్యాజ్యములు.

వ్యాజ్యములు అను కరవాలముతో, తమ ధనసహాయము జూచుకొని. తమ యధికార ప్రాపకము నమ్మి, జమీందారులు రైతులను ఊచకోత కోయుచున్నారు. ఈవ్యాజ్యముల పీడను తొలగించుటకు త్వరగా పర్యవసానము తేల్చుటకు ఏర్లండు దేశములోవలె, లాండుకోర్టుల నేర్పరచక, రివిన్యూకోర్టులు, సివిలుకోర్టులను, అధ్వాన్నపు ఖరీదు గుడారుల నేలయేర్పరచవలె? రైత్వారా రైతులకైన, ఒకప్పుడు లేకపోతే యొకప్పుడైన, ప్రభుత్వమున కిదుకైనప్పుడు న్యాయముకల్గును కాని, జమీందారుల నెదిరించు రైతులకు న్యాయము కల్గునను యాశ యసలే కల్గుటలేదు. జమీందారులకు కలెక్టరులతో నున్న పరిచయము తలంచుకొని తక్కువ యుద్యోగస్థులు, గవర్నరు, మంత్రులు, కౌన్సిలు మెంబరులతో నున్న దోస్తి తలంచి కలెక్టరులు, జమీందారులను ఎప్పుడును ఎదిరించు లేదుగదా! అనేక జమీందారులు తమకు వసూళ్లగు మొత్తములో అధమము సదవవంతు వ్యాజ్యముల పైననేకదా ఖర్చిడుచున్నది! సవ్యమైనను, అపసవ్యమైనను, అనవసరమైనను, అవసరమైనను, ప్రతి చిన్నయుద్యోగి రైతులతో గిల్లి పోట్లాట పెట్టుకొనడము కేసులపై తీర్పుచెలాయుట్ల ధరో యవతల, దివాంజీలు దస్కతులు చేయడం, జమీందారులు తలలూచడంతో వ్యాజ్యములు వేయబడుట, అంత రైతులు నాశన మగుట తటస్థించుచున్నదే! జమీందారులట్టి వేరు పెరుగులై, సంఘశక్తిని పీల్చి పిప్పి జేయుచున్నారే, వీరివలన, సంఘపు టంగములలో నెద్దానికి సుఖముగాని, లాభముగాని లేదే, వీరి పెత్తన మెందులకు సాగనిచ్చుట! గవర్నరులకు ఎ.డి.కాంగులుగా నుండుటకా? కలెక్టరులకు టీ కాని పార్టీలకా? ఉదకమండలమున ఆటపాటకా! బ్రిటీషువారి కొకయూతగాతప్ప, విదేశ ప్రభుత్వమున కొక యంగముగాతప్ప, ప్రజలనుదుమాడు వారిలో నొకరుగాతప్ప జమీందారు లేమాత్రము లాభ కారులు కాకుండుటయే కాక, పైగా, నష్టము కల్గించుచు రయితుల, ఆర్థిక, సాంఘిక రాజకీయాభివృద్ధి నడ్డగించుచున్నారు.

## జమీందారీ పద్ధతిని తీసివేయవలెను.

ఇట్టి పరిస్థితులందు, ప్రభుత్వము సత్వరముగా రైతుల కష్టనిష్టూరముల తగురీతి విచారించుట

సత్యము లేకపోవుట శక్తి కల్గుచో, స్థైర్య మున్నచో, జమీందారీ పద్ధతిచే యుక్తి చేయు గ్రాము. ప్రభుత్వమునకు, రయితులకు, మధ్యవర్తు లేనటువంటి వారు. అందు ముఖ్యముగా జమీం దారులుండిరాదు. ఉన్నట్టి యుక్తియముకట్టి జమీందారీ వ్యవస్థ అంత శ్రేష్ఠ్యములు మరే దియు లేదు. ఇంతకాలము నుంచి వారీ హక్కులపొంది ఈ యీ రాయితీయును గ్రహించుచుండిరి! వారిని నిప్పుడు దరిద్రపు లేనివారిగా చేసిరి నంపుటెట్లు! అట్లు వెళ్ల గొట్టుట న్యాయమాయని కొందరు పెద్దలకు సంశయము కల్గుచో, వారికి ప్రభుత్వము నందు పెత్తనముండుచో, వారి సంశయము దీర్చుటకు సత్వరముగా మనకీ జమీందారీ పెత్తనపు పోటు పోవుటకు ప్రస్తుతము వసూలగుచున్న శిస్తు మొత్తములో నూటికి ఇరువదియంతో, పదోయితే, పదవవంతో, కుటుంబపోషణకై యిచ్చి, మొదటి రెండు తరములైన పిమ్మట వారి పోషణను సగభాగము తగ్గించి పరితరములైన పిమ్మట, ప్రత్యేకపోషణ లేమాత్రము నివ్వకుండు ఏర్పాటులు చేయుటకు మన మొప్పుకొనవచ్చును. ఆ యేర్పాటులకైన మన యీ ప్రభుత్వ మొప్పుకొనుట ధర్మము. ఇట్టి పరిమార్పుల త్వరలో కల్గించుటకు సకల ప్రయత్నముల చేయుట ప్రభుత్వపు విధి.

### పద్ధాంతరము.

ఇది తీవ్రముగా నున్నదనుకొనుచో, జమీందారులు కూడ యొప్పుకొని అందరికి సమమగు విధానమునే రైతులుకూడ సూచించుట, ప్రస్తుత సంఘావస్థలందు లాభకరమను వారున్నారు. కాన వారికి మన మిచ్చగల్గిన ఫలవాల నీ క్రింద సూచించుచున్నాము. 1. అడవులన్నిటి గ్రామపంచాయితీల పరముచేసి, వానిపై క్రిందటి పది సంవత్సరములనుండి వసూలైన శిస్తులపై వచ్చు దామాషా శిస్తును మాత్రము వసూలుచేయుట, 2. తోట పంటలపైనున్న ప్రత్యేకపు శిస్తులతీసివేసి, మెట్టభూములన్నిటికి తోటలు, మెరకలను భేదములేక ఒకే విధమగు శిస్తులవేయుట. 3. మాగాణి శిస్తుల సగానికి పైగా తగ్గించుట, ప్రతి సంవత్సరము, చెరువులు, కాలువలు, ఆనకట్టలక్రింద సాగగు భూమినుండి వచ్చు ఆదాయములో సగభాగము ప్రభుత్వమే తీసుకొని ఆయా జలాధారముల వృద్ధిచేయుట. 4. జమీందారీలలో వసూలగు మొత్తపు రాబడియనులో అధమము సగభాగమును ప్రభుత్వము తన వద్దనే యుంచుకొని, దాని నొక ఫండుగా నేర్పరచి ఆ జమీందారీ రైతుల వృద్ధికై ఆ సొమ్మును జమీందారీ రైతుల పెద్దల సలహాల చొప్పున వ్యయపెట్టుట. 5. ప్రస్తుతమున్న, నష్టదాయకమగు, నిరుపయోగమగు శిస్తు వసూలందార్లను తీసివేసి, ప్రభుత్వమే, శిస్తువసూళ్లను జేయించి అందులకగు దామాషాభత్యము, జమీందారులనుండి రాబట్టుట. 6. జమీందారులు వారి రైతుల మధ్య భూముల సంబంధించి శిస్తులగూర్చి కలుగు వివాదముల తీర్పుటకు, ప్రభుత్వమే 'లాండుకోర్టుల'ను ప్రత్యేకముగా నేర్పరచుట.

ఇంతకంటె లాభకరమగు పరిష్కారము తమ కిక ముందు, జమీందారీ రైతులు సూచించరని జమీందారులు తెలుసుకొనుట మంచిది. రాను రాను తీవ్ర భావములే జమీందారీ రైతులందు పలుకుబడి బొందవచ్చు. ఇప్పటికెన్ని యిబ్బందులు తాము తమ రయితులకుపెట్టి, వారిని లొంగదీసినను, కాలప్రభావమును తాము అరికట్టలేమనియు, మహాత్ముని దివ్యశక్తి శక్తిహీనులను, దీర్ఘసూత్రులను తమ రయితులనుగూడ నవ్యచైతన్యుల జేయుచున్నదనియు, ప్రపంచమునందు జరుగుచున్న విప్లవ వాతావరణము తమ రయితులనుగూడ వాహ్రీలేయు చుండుననియు తమ విరివికి ఆర్థిక సాంఘికాది కారణములు, తాము క్రొత్తగా తెచ్చుకొన్న రాజకీయాధికారములు ద్వారానైన యిక నెక్కువకాలము నిశ్చయించబనియు గ్రహించుట మేలు.

### ప్రభుత్వమున కొక మనవి.

జమీందారులు రయితులమధ్య కల్గు వివాదములందు న్యాయము ననుసరించి పెత్తనము జేయుట ప్రభుత్వపు ధర్మము. తన తెల్వి తక్కువవలన, తన యజాగ్రత్తవలన, కల్గిన ఆర్థిక, సాంఘిక స్థితిగాయే యీ జమీందారీ సమస్య, అన్నెము పున్నెమెరుంగని రయితుల కీ జమీందారీల సంకటగట్టినది తాను. కాన, రయితుల కన్ని విధముల సాహాయ్యము జేయుట తన విధియని మరువరాదు. కాని జమీందారీరయితు పత్రికను, అణచివేయు ప్రయత్నించుట ద్వారా, జయపూరు సంస్థానములో, కాంగ్రెసు ప్రచారమును బహిష్కరించుట ద్వారా, తాను, జమీందారుల యధిగులకు మడుగులొత్త ప్రయత్నించుటెంతయు నీచకార్యము. జమీందారీయిక్య సంఘపు పేదలకు తను ప్రాతినిధ్యమీయక జమీందారీ రయితులకు సంబంధించిన ఎస్టేటు లాండు ఆక్టు సవరణబిల్లు విషయమై, రయితునాయకుల సంప్రతించక, జమీందారులు, వారిపార్టీవారలే బలవంతగ నున్న యీ మద్రాసు శాసనసభ యందీ బిల్లును ప్రవేశపెట్ట ప్రయత్నించు టెంతయు నీచాతినీచము.

### కాంగ్రెసువారి కొక విజ్ఞప్తి.

మొన్న బొంబాయిలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు సంఘసభయందు కాంగ్రెసు నాయకులందు నెవ్వరుండి జమీందారులగూర్చి ఎంతటి దుర్బుద్ధులకు లోనైయున్నారో విశదమైనది. శ్రీయుతులు విశ్వనాధదాసు మహాశయా శ్రీ తెన్నేటి విశ్వనాధముగారలు తెచ్చిన ప్రపోజల్సు న్యాయమైనవియు, అవసరమైనవియు నైనను, వానిని నిరాకరించిరి.

### శ్రీ విశ్వనాధదాసుగారి సూచన:—

1. పర్మనెంటు సెటిల్ మెంటు క్రింద యేర్పడిన జమీందారీల నన్నిటి ప్రభుత్వమే తనుకీతి స్వాధీనపరచుకొనవలయును.

### శ్రీ విశ్వనాధముగారి సూచన:—

2. రయితులకు ప్రభుత్వమునకు మధ్యగల జమీందారు లాదిగాగల మధ్యవర్తులను, క్రమముగా తొలగించుటకు, ప్రభుత్వము తగుచర్య తీసుకొనవలెను.

దాసుగారి సూచన ననుసరించి, ప్రభుత్వము జమీందారీలనన్నిటి స్వాధీనపరచు కొనవలెనన్న రెండుమార్గములు కలవు. రుమేనియా, జర్మనియా, చెకోస్లావియా, యుగోస్లావియా దేశముల (బాల్కను పెనిన్సులాలోనున్న చిదేశములు) రైతులెల్ల కొక్కసారి యుద్ధానంతరము వచ్చిన, సాంఘిక విప్లవమందు విజృంభించి, జమీందారుల నెల్లర రతీమివేసి, వారి భూముల నెల్లాక్రమించినవారో అటులచేయు టొకమార్గము. ఈ మార్గమైనను, ఆ దేశములలో వలె, విపరీతముగ, మనకు, న్యాయిక నగత్యము లేదు. ఆ దేశములందు, అనాదినుండి, ఈ జమీందారీ లుండుటయు, అయా జమీందారుల ప్రత్యేక స్వామ్యపు హక్కుల, పరమ పవిత్రముగా వారియా ప్రభుత్వములు గమనించియుండుటయు తటస్థించినది కాన, గొప్ప విప్లవమే యగత్యమైనదా యధికారముల నిరాకరించుటకు మనదేశమునందన్ననో, మన ప్రభుత్వము, జమీందారులకు ప్రత్యేక హక్కులు కలవని యొప్పుకొన్నట్లు లేదు. అథవా ఒప్పుకొన్నను, జమీందారులు తమ రయితులతో ప్రవర్తించు విధానమును సూచించుటకు, మార్పుటకు తన కధికార మున్నదనియు, జమీందారీ యెస్టేటుల పరిపాలనగూర్చి తమకు మామూలు ట్రష్టీకుండు యధికారము, కొత్తత కలదనియు, మద్రాసు ప్రభుత్వపు కౌన్సిలరు మెంబరే 1908 సంవత్సరములో యొప్పుకొనియున్నాడు కాన, మనదేశములో, జమీందారీ సిస్టము నష్టదాయకమని మనము బుజావుచేసి జమీందారీ పద్ధతి తీసివేయుట యుక్తమని నచ్చచెప్పి ప్రజాప్రతినిధుల సుముఖుల జేసుకొనుచో, జమీందారీ సిస్టమును క్షణమాత్రములో, శాసన సభ యొక్క శాసనముద్వారా తీసివేయు యధికారము కలదు.

ఇక, రెండవమార్గమందురా, ఐర్లండు దేశమందు చాలావరకు, ఇంగ్లండులో ఇటలీదేశమందు కొంతవరకు, జర్మనీ, డెన్మార్కు దేశమందు చాలకాలమునుండి, అనుభవ పూర్వకముగా యుపయోగింపబడుచున్నది. జమీందారుల యెస్టేటులను, బజారు ధరకో, ప్రత్యేకపు ధరలతో ప్రభుత్వమే కొనుటయు, ఆ భూములను చిన్న చిన్న భాగములుగా జేసి, వివిధ రయితులకు (అదివరకున్న రయితులకే గాని, క్రొత్తగా వచ్చినవారికిగాని) వానిని పంచిపెట్టి, అరవై, లేక వంద సంవత్సరముల వరకా రయితులు, వాయిదాలమీద, ఆ కొనుగోలు ధరను, లేక, ప్రభుత్వము నిర్ణయించిన ధరను చెల్లించి, తాము అనుభవించు భూముల తమ స్వంతము జేసుకొను యేర్పాటుల నా దేశములందు జేయుచున్నారు.

(సశేషము.)

# వేంకటగిరి సభా మహోత్సవములు.

## రైతుల అఖండోత్సాహము; రైతుసంఘ సుస్థిరత.

భారీ బహిరంగ సభలు- సంస్థానమువారి చేష్టలు - శేషురెడ్డిగారి ఫలితే.

(మా స్వంత విలేఖరుడు.)

మేము 7 తేది రాత్రి వేంకటగిరి చేరు వరకే నగరమంతా వుత్సాహకోలాహలము ప్రస్ఫుటంగ దీపిస్తుండింది. సభాధ్యక్షులంతా అప్పటికే చేరారు. రైతులు గుంపులు గుంపులుగా ఊళ్లో తిరుగుతూ నూతనత్వాన్ని కల్పించి ఉత్సాహానికి దోహదం యిస్తున్నారు.

### అక్కరకురాని నిరోధము.

సంస్థానంవారు సభల ఎట్లనైన జరుగకుండా చేయ్యాలను ప్రయత్నాలలో భగీరథుణ్ణి మించిపోతున్నారు. లైట్లు, బెంచీలు, పాలు, పెరుగు మొదలగు చిల్లర వస్తువుల దొరకకుండా సమ్మె చేయించ జూచారు! కానీ పాపం వారి పలుకుబడి దీంట్లో బయటపడ్డది. ఆ వూళ్లోనే కావలసినవన్నీ దొరికి స్వాగత సంఘంవారి ఏర్పాట్లకు ఆవగింజంత కొరత కలుగకుండా కార్యక్రమరథం కదిలిపోయింది.

తూర్పు గోదావరి, విశాఖపట్నం, బరహంపూరు మొదలగు మండల ప్రతినిధులు పెద్దలు కొందరు వచ్చినారు తిరుత్తనివారు వస్తామని రాకపోయిన భావం తిరుమలేశ్వరునికే ఎరుక. కట్టమంచి రామలింగారెడ్డి ప్రభృతులు కాంగ్రెసుకు సహాయంచేస్తే రైతు సమస్యవారే తీరుస్తారని ఆశీర్వాద లేఖ అంపారు.

### రాజాగారి సభ.

వింత వింత నీలివార్తలతో గగనం ముఖరితమై పోతున్నది. సంస్థానం యిలాకావారు రాజాగారి పక్ష సభకు కొందరిని తీసుకవచ్చి రాజాగారి పాలన బాగున్నది అని ఇంకా ఏమేమో అపస్మారాలతో నిండిన పత్రంలో వచ్చినవారికి చదివి వినిపించకుండానే సంతకాలు చేయించారు. సభను పూరిసేవకా గంటలో నిండినా బయటివారు 30 మందికి పైవరా లేదు.

### మొదటి నిషేధము.

8 తేది వేగున కుంభవర్షంతో ప్రారంభమైంది. అయ్యో సభా భవనాన్ని రొచ్చు చేస్తుందే అని వలుగుతుండే కాలంలో యూనియన్బోర్డ్ చేర్మేను లైసెన్సు లేనిదే మంటపంలో సభ చేయరాదని తాకీదు పంపారు. ఉస్ ఇదేమి చేస్తాం, యీ ఉత్తర్వు ఎవరికి కావాల, సభ జరిపేది జరిపేదే! అని నిశ్చయించుకొన్నారు పికికిదిరిన పెద్దలంతా.

10 గంటలకు వాన వెలసింది. ఇసుక జల్లి సభా మంటపాన్ని కిర్రికేశారు.

### పతాకోత్సవం.

పట్నంనుంచి కాశీనాధుని నాగేశ్వరరావు, యువజన సభాధ్యక్షుడు సత్యమూర్తిగారు వచ్చినారు. ఉత్సాహం ఇనుమడించింది. పెద్ద పతాకోత్సవం జరిగింది. సభా భవనంలో నాగేశ్వరరావుగారు ధ్వజారోహణ కార్యం ప్రారంభించి లోకకళ్యాణాన్ని కోరు ఉపన్యాసంతో కొడిగట్టినారు. ఇక తిరునాళ్ల ప్రారంభమైంది.

### యువజనసభ, ప్రథమ శాసనోల్లంఘనము.

నిషేధాన్ని ధిక్కరిస్తూ 450 మంది ప్రతినిధులతో అపూర్వోత్సాహంతో యువజన సభ ప్రారంభమైంది. ఉక్కుతునక కటికనేని వేంకటరామారావు తన చిచ్చాల పిడుగు స్వాగతోపన్యాసాన్ని చదివారు అధ్యక్షుడు సత్యమూర్తి వారికి సహజమైనమాటల బాగా చెప్పినారు. మరుపూరు కోదండరామరెడ్డిగారు ఉపన్యాసాన్ని తెనుగుచేశారు. మరలా మధ్యాహ్నం కూడుటకు సభను ఆపుచేశారు.

### 144 శిక్షా సాక్షాత్కారము.

మధ్యాహ్నం రెండు గంటలకు (యీలోపల రాజాగారి నగరిలో ఘడియలు నిమిషనిమిషానికీ వినబడు టైమునుగూర్చి తూర్పు పడమరా తెలియనీయకుండా వున్నవిలెండి) పోలీసు పటాలం కటికనేని సోదరులకు 144 శిక్షను జారీచేసింది. సభల జరపాలనా లేదా అనే మీమాంస వామనావతారం మాదిరి పెరిగిపోతున్నది. సభల జరపకపోతే, రాజాగారిదిపై చెయ్యి అవుతుంది; రైతులు అధైర్యపడి ఇక యీ జోలికిపోరు! కాబట్టి నిషేధపు టుత్తర్వును ఉల్లంఘించాలని అందరూ పట్టుబట్టినారు. సత్యమూర్తి నాగేశ్వరరావుగారు చాలా వెనక్కు లాగినారు. రైతులు బక్కమొగాలతో గుంపులుగాచేరి గుసగుసలాడసాగినారు. ఈ నిమిషానికి సంస్థానంవారు వుత్సాహవంతులయినారు.

మరలా యువజన సభకూడింది! యువ సభ లైసెన్సుతో విశ్వనాథదాసు మొదలగు వారు మహా ఘాటుగా జమీందారుల తూర్పార బట్టినారు. 8 గంటలకు సభ ముగిసింది. రయితుల సభ తప్పక జరుపాలని నాయకులు తీర్మానించుకొన్నారు.

ఇక బయట 5 వేల మందితో బ్రహ్మాండమైన బహిరంగసభ కాంగ్రెసు జండా క్రింద జరిగింది. ఇక్కడ నిర్భీతిగా జమీందారీ రయితు ప్రశ్నలనే మాట్లాడినారు. ఇట్లా ఆదియందే నిషేధాజ్ఞ గాలికి కొట్టుకొని పోయింది.

### శాసనోల్లంఘనము, రయితు సభా సమావేశము.

ఈ రాత్రి సత్యమూర్తి స్వంతవూరు చేరినాడు. భోజనానంతరం రాత్రి 9 గంటలకు కటికనేని వారింట జమీందారీ రయితు సభలు సమావేశమైనవి. 1000 మంది రయితులు తలగుడ్డ కర్రలతో ఇక ప్రళయాన్ని కూడ ఎదుర్కొగలరనే భావం ఆననాలలో దీపిస్తుండగా గుమికూడినారు. సభలు యథారీతి జరిగినవి. రైతుల కండల గదిలించే మహోపన్యాసాలు జరిగినవి. పోలీసువారు ప్రక్క మిద్దెమీద వుండి అంతా చూచినారు. తీర్మానాలు అయినవి. సభలు జయప్రదంగా జరిగినవి. రయితులే గెలిచినారు. 144 శిక్షను నుసుం చేసేశారు సంస్థానం ప్రతిష్ఠ గ్రహణగ్రస్తమై పోయింది.

### సభా ప్రాముఖ్యము.

ఈ సభలు జమీందారీ రైతు ఉద్యమమునందు అత్యంత ప్రధానమైనవి. "ప్రభుత్వ సహాయముచే జమీందారీ పద్ధతి నిర్మూలనమే సభోద్దేశ్యము" అను తీర్మానముచే సమస్య గురుతరమైంది. ఇక యీ ఆందోళన ఏదిక్కో చిల్లర జమీందారులతో సరిపెట్టను విషయమై రాజీచేసుకుంటే అణిగేదానికి వీలులేదు. పైపూతలుగాక లోపలివ్యాధినే చంపుట జమీందారీ రయితు సంఘ మతమైంది (క్రీడు.) ఎస్టేట్సుల్యాండు చట్టం అనుకూల ఆకృతి పొందినదాకా ఈ అగ్ని పర్వతము ఉపశమించదు.

### పెరిగిపోయిన ఉత్సాహము.

ఆ రాత్రి ఉత్సాహంలో ఎవరికీ (నాకుదప్ప) నిద్ర పట్టిందిగాదు. ఉదయం సూర్యోదయం రైతు స్వాతంత్ర్యోదయ రక్తిమచే భూషితమై హృదయాహ్లాదకారిగా మెరసింది. రైతులు ఉత్సాహాతిరేకంలో పట్టణమంతా తిరుగుచూ మహోత్సవ వాతావరణాన్ని గూర్తి వీధుల మనోజ్ఞవంతంగా జేశారు. రాజాగారి జనం వాడిన తోటకూర మట్టలైనారు. ఇంతలో గంపలగూడెం కుమార రాజాగారు వచ్చారు. కార్చిచ్చుకు పెద్దగాలి సహాయమైనట్లయింది. మరలా ఒక ఉత్సవమైంది. తాలుకజన సభ గద్దె రంగయ్యనాయుడి అధ్యక్షతక్రింద కూడింది. రాజాగారు జమీందారీ ప్రశ్నను బాగా విమర్శించారు. పోలీసువారు ఉల్లంఘనానికిగా చర్యలు దీసుకొనే కతలేమీ అప్పుడేమీ తోచలేదు. (ఇప్పటికిగూడా లేనిసంగతి అందరికి తెలిసిందేగా.)

### "దొర—దొంగ"

సాయంత్రం మరలా పెద్ద బహిరంగ సభ జరిగింది. గంపలగూడెం రాజాగారు కావ్యపు తునకవంటి ఉపన్యాసాన్ని వెలువరించారు. తాను దొంగనన్నాడు. దొర దొంగ, దొంగ దొర అయినదన్నాడు. ఆకటమాడుచూ పొట్టనింపుకోను శేరు బియ్యం దొంగిలించిన నికృష్టజీవి దొంగ కాదట! తనకు అవసరము లేకున్నా, తాను సేద్యం చేయలేకున్నా, బీదవారి నోరుగొట్టి వేలకు తెరబడిన యకరాలు గలిగి పేదల డబ్బు హైన్యభోగ పరత్వంలో తగుల బెట్టే ధనికులు జమీందారులే దొంగలని రష్యావాదమనే ముసుగులో జమీందారు చెడతిట్టి ఇది గాంధి మహాత్ముని జీవితంవల్ల తాను గ్రహించిన సత్యసారమని చెప్పి పోలీసు ఉమ్మల తప్పించుకొన్నారు. ఇట్లు వెంకటగిరిలో ఆ రెండుదినాలు అడుగడుగుకు శాసన ధిక్కారం గావింపబడ్డది.

### శేషురెడ్డిగారి ఫల్టీ.

పదేండ్లుగా వేంకటగిరి రాజాగారిపై ధ్వజమెత్తి వారిని తూర్పార పట్టి పట్టి గాంధిగారి ఆడియన్స అంతా జమీందారీ రైతులు మార్చి మంచి పలుకుబడి గడించుకొన్న దేశిరెడ్డి శేషురెడ్డిగారు రాజకీయ ఫల్టీ కొట్టినారు. ఏ కారణంచేతనోగాని రాజాగార్కి పక్షం వహించారు. అభిప్రాయాలమార్చుకోవడంతప్పుకాదుగాని,మార్చినా ఆత్మ నిష్కల్మషంగా, ఆదర్శోద్దేశాలు ధర్మ సత్యాలతో కూడుకొన్నవిగా వుండాల. అందులో అటుపై అవలంబించే విధానం పెద్దమనిషి తరహాగా, సంకోచాలకు తావు లేకుండా వుండాల. స్వపక్షాన్ని యిప్పుడు సక్తేట ముంచిన బ్రిటీషు ప్రధాని మాక్డొనాల్డును దూషించేవారు ఏరీ యిప్పుడు? అట్లావుండాల పంథా! మీటింగులో రెడ్డిగారు "యిప్పుడు మాట్లాడిన వెధవలకంటే నేను తక్కువా? రైతు సంఘములోని పెద్దలు దొంగలు" అవి ఏమేమో "డీసెంట్ సొసైటీలో" అనరాని మాట లనడంవల్ల రెడ్డిగారి పట్ల సానుభూతి బదులు అసహ్యత ఏర్పడింది. వీరు దప్ప వేంకటగిరిలో ఆ బాలగోపాలం యీ మార్పును గూర్చి లోపంగానే తలచారు. జబాబు చెప్పేదానికి సరుకు లేకుంటే తిట్టక ఏమిచేస్తారు?

### జక్క జమీందారునితోడి రాజీ సమస్యను పరిష్కరిస్తుందా?

రాజాగారు రైతుల కష్టాలను తీర్చనున్నారు. రైతులందరు వేంకటగిరివారి దగ్గరకుపోయి పనుల చక్క జేసికొందాము. నేను సర్వాత్రి జయకరు రాయభారాల జరిపాను అని రెడ్డిగారు అంటే ప్రయోజనమేమి? పాలింపబడని వేంకటగిరివారి వాగ్దానాల సంగతి అటుండనిచ్చి వీరితోడి సంధి ఎస్టేట్సుల్యాండు ఆక్టును రైతుకు అనుకూలంగా ఎట్లు మార్పించగలదు? అది చక్కబడుచో యీ చిల్లర చిల్లర సంధులకు ఆవశ్యకమేమి? ఇదిగాదు జమీందారీ పద్ధతినే పెకలించి వేయాలనే రైతు సంఘానికి ఆచంద్రార్కంగా రైతు కష్టార్జితాన్ని నీళ్ల మాదిరి వెదజల్లే జమీందారునికి ఇక సంధిఎక్కడ? ప్రభుత్వానికి కాంగ్రెసులో ఎంతచోటున్నదో అంతే జమీందారులకు ఇక్కడ? ఇట్టి తేనెతో ఉద్దేశాల కప్పిపుచ్చదలచుకొన్న శేషారెడ్డిగారు ఇక నైసర్గిక సరుకునే బయట పెట్టితే బాగుంటుంది. కుమార రాజాగారి అధ్యక్షతక్రింద వేరే సంఘాన్ని మొన్న సత్యాగ్రహంలో రాజభక్తి సంఘాల మాదిరి స్థాపించుకొంటే ఎవరి అభ్యంతరమూ వుండదు.

తే 9 ది సాయంకాలానికి సభలు జయప్రదంగా ముగిసినవి. అన్ని వసతులు బాగా వుండినవి. ధన్యమనోరథులైన కటికనేని సోదరులు అదృష్టవంతులు.

---

## నెల్లూరుజిల్లా జమీందారీ రైతు మహాసభ.

### కావింపబడిన తీర్మానములు.

8 వ తేదిరాత్రి సమావేశమై నెల్లూరు జిల్లా జమీందారీ రయితుల సభ క్రింది తీర్మానముల గావించినది:—

(1) జమీందారీ రయితు పత్రికను ప్రతిగ్రామమువారు అధమము ఒక పత్రిక వంతుననైనను తెప్పించవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.

(2) కంచెల విషయములో జమీందారులు రయితులను చాలా కష్టపెట్టుచున్నారు. కనుక పూర్వము 40 సంవత్సరములనాడు వున్న రేటుతో ఆ గ్రామస్తులకే అనాది ఆచారం ప్రకారం కంచెలను పుల్లరి లేకనే శాశ్వతముగా యియ్యవలసినదిగా జమీందారులను ఈ సభవారు కోరుచున్నారు.

(3) సుక్తిబంజరు ముజరాల విషయములో రయితుకు న్యాయమగు హక్కును గమనించి వెంటనే ముజరా యియ్యవలసినదనియు, విధేయ అవిధేయ భేదమును ఈ విషయములో పాటించకూడదనియు యీ సభవారు జిల్లాలోని జమీందారులను కోరుచున్నారు.

(4) వెంకటగిరి జమీందారీరయితులు ఆర్థికముగా చాలా బాధలు అనుభవించుచూ క్రమశా పేదవారలగుచున్నారు

గాన వారి స్థితిని చక్కబఱచుటకు ప్రస్తుత ఆర్థిక స్థితినుండి రయితులను కాపాడుటకు వెనుకటి బకాయి బాకీలను అమలులోనుండు మొత్తములను వెంటనే పూర్తిగా త్రోసివేసి రయితులను కాపాడవలసినదిగా వెంకటగిరి జమీందారుగారిని ఈ సభవారు కోరుచున్నారు.

(5) నెల్లూరు జిల్లాలోని జమీందార్ గ్రామములోని చెరువులు వగైరాలు నీటి పారుదలలు చాలా దుస్థిలోనున్నవి కాన వెంటనే వాటిని పూర్తిగా బాగుచేసి రయితుల గోడు బాపవలసినదిగా జమీందారులను ముఖ్యముగా వెంకటగిరి జమీందారుగారిని కోరడమైనది.

(6) నెల్లూరు జిల్లా జమీందారీ రయితు సంఘమును జిల్లాలోని అందరు జమీందారులున్ను రికగ్నైజ చేయవలసినదిగా ఈ సభవారు కోరుచున్నారు.

(7) జమీందారీ గ్రామములలో 18 సంవత్సరములకు పైబడ్డ ప్రతి రయితున్నూ సంవత్సరమునకు రు 0-1-0 రుసుము చెల్లించి జిల్లా సంఘములో సభ్యుడుగా చేరవలసినదిగా కోరడమైనది.

## ఆంధ్ర రాష్ట్రీయ జమీందారీ రైతు సభ తీర్మానములు.

జమీందారీ పద్ధతినే ప్రభుత్వ శాసనముచే నిర్మూలించవలెను.

జమీందారీ రయితు పత్రికను పోషింపుడు.

8 వ తేది రాత్రి సమావేశమైన ఆంధ్రరాష్ట్రీయ జమీందారీ రయితు సభయందు క్రింది తీర్మానములు గావింపబడినవి:—

రయితు సంఘ మతము.

1. జమీందారీ రయితు మధ్య ప్రభుత్వము మధ్యనున్న జమీందారులు మొదలగు మధ్యవర్తులను ప్రభుత్వ శాసనముచే నిర్మూలింప జేయుటకు కృషి సల్పుటయే ఆంధ్ర జమీందారీ రయితు సంఘోద్దేశము.

2. దేశ ఆర్థిక సౌభాగ్యమును కూర్చుటకుగాను, జమీందారుల క్రిందనున్న రయితుల, కృషికుల ఆర్థికస్థితిని చక్కబరచుటయే ఆంధ్ర జమీందారీ రయితు సంఘోద్దేశము.

3. 1931 జులై తే 28 ది ప్రభుత్వము ప్రకటించిన ఎస్టేట్సు ల్యాండుఆక్టు సవరణ చట్టముచాల అత్యస్థిరముగను, అశాభంగకరముగను, అభివృద్ధి నిరోధకరములుగను, నుండుటచే యీ సభవారు యీ సవరణ చట్టమును నిరాకరించుచున్నారు. ఇందులకు కారణములు. (సి) శాసనసభకు మార్చుటకు సంపూర్ణావకాశముల నొసంగజాలినంత సమగ్రముగ యీ సవరణ చట్టము లేదు. (ఇ) ప్రస్తుత శాసన సభ, జమీందారులు వారి అనుచరులతోను నిండి యున్నది. (ఉ) రయితుకు తగిన అవకాశముల నొసంగకయే జమీందారులకు ఎక్కుడు శక్తుల యీ చట్టము ఒసంగుచున్నది.

4. ప్రస్తుత సవరణ చట్టమున గావింపబడిన ఆవసర సవరణలనుగూర్చి విపుల ప్రకటనము గావించిన ఆంధ్ర జమీందారీ రయితు సంఘము వారి ఉపసంఘము వారిని యీ సభవారు హృదయపూర్వకముగ అభినందించుచున్నారు.

5. ఆంధ్రదేశమునందలి జమీందారీ రయితుల ఆర్థిక వ్యవసాయ పరిస్థితుల విచారించి స్థాయి సంఘము వారికి 1932 జనవరి లోపల తమ నివేదికను పంపునట్లు ఒక విచారణ సంఘమును ఏర్పరుపవలెను. అందు విశ్వనాథదాసు మహాశయో అధ్యక్షులు, ప్రొఫెసరు రంగా, మండేశ్వర శర్మ కార్యదర్శులు, బి. వెంకటపతిరాజుగారు సభ్యులుగా నుందురు. మరియు అవసరమైనచో ప్రతి జిల్లాయందు ఒకరిద్దరు సభ్యుల చేర్చుకొనవచ్చును. కావలసిన ధనసహాయము ఆంధ్ర జమీందారీ రయితు సంఘస్థాయి సంఘము చేయును.

6. ప్రస్తుత స్థాయి సంఘము 1932 ఫిబ్రవరి వరకు వుండవలయును. సభ్యుల చేర్చుకొను హక్కుండవలయును. దీని కార్యనిర్వాహకవర్గము స్థాయి సంఘ ప్రణాళిక యందలి మార్పులు అవసరమగుచో సూచింప వచ్చును.

7. నెల్లూరునందు ప్రచురింపబడు జమీందారీ రయితు పత్రికను ఆంధ్రదేశ జమీందారీ రయితులందరు, అభిమానులు పోషింపవలయును.

8. రయితు సభలు జరుగకుండా 144 శెక్షను ఒసంగిన మేజస్ట్రీటు చర్యల యీ సభవారు తీవ్రముగా ఖండించుచున్నారు.

## వెంకటగిరిలో 144 శెక్షను.

ఆంధ్ర జమీందారీ రయితు సంఘ కార్యదర్శి మండేశ్వరశర్మగారి ప్రకటనము!

ఆంధ్ర రాష్ట్రీయ జమీందారు రయితు మహా సభయు, జిల్లా రయితు మహా సభయు యీ నెల తే 8, 9 దీలలో వెంకటగిరిలో జరుగునని ప్రకటింపబడినది. ఆహ్వాన సంఘము వారు అందులకై ఏర్పాటులను చేసిరి. ఆ ప్రకారం నెల్లూరు జిల్లానుండియు, యితర జిల్లాలనుండియు ప్రతినిధులు విచ్చేసిరి. యీ మహా సభల యొక్క ప్రధానోద్దేశము ప్రస్తుతం ప్రభుత్వమువారు శాసన సభలో ప్రవేశపెట్టనున్న యెస్టేటు లాండు చట్ట బిల్లునుగూర్చి యీరయితుల సభవారు అభిప్రాయమును తెలియపర్చుట; ఆంధ్ర జమీందారీ రయితుల సంఘమువారు తయారు చేసిన యెస్టేటు లాండు ఆక్టు సంస్కరణల నివేదికనుగూర్చి యోచించుటనై యున్నది. లోగడ వెంకటగిరి సభలనుగూర్చి నేను చేసిన ప్రకటనముకూడ ఈ అంశమునే ఋజువు చేయును. కాని యీ సంగతులు జాయింటు మేజస్ట్రీటుగారికి తెల్పుట కర్తవ్యమని యెంచి శ్రీమాన్ విశ్వనాథదాసు మహాశయో, నేను, ఆచంట సత్యనారాయణగారు, బి. పెరుమాళ్ల నాయుడుగారు వారివద్దకు వెళ్లి పై అంశములను స్పష్టపరిచితిమి. ఇట్టి సభలకు నిషేధపు టుత్తర్వు లిచ్చినచో ప్రభుత్వమువారు యెస్టేటు లాండు చట్టసవరణ విషయములో జమీందారీ రయితుల అభిప్రాయమును వెలిపుచ్చకుండ నోటికి తాళము వేయదలచినట్లు మేము యూహించవలసి వచ్చుననికూడ తెలుపబడినది. ఇందునుగూర్చి మేజస్ట్రీటు గార్కిని మాకున్ను జర్గిన చర్చలయొక్క వివరములతో మేమందరము మరియొక ప్రకటనము గావించి యుంటిమి. కాని మేజస్ట్రీటుగారు మేమందరము పెద్ద మనుష్యులయి యుండవచ్చుననియు నిష్కారణముగ వెంకటగిరి జమీందారుల తరపున అరవ మాలలు సభలోని వారికి అడ్డంకులు కల్పించిన యెడల ప్రజాశాంతికి భంగము కల్గ వచ్చును, కావున వారి నిషేధపు టుత్తర్వు ప్రకారము సభలు జరుగరాదని తెల్పిరి. ఇదియెంతయు విచిత్రవాదము. అశాంతికారుల వల్లనుండి శాంతియుతముగను చట్టసమ్మతముగను సభలు

జర్పుచుండిన వారిని అవసరమైన యెడల కాపాడుట ప్రభుత్వమువారి ధర్మమై యుండగా అట్టి శాంతి మార్గావలంబులనే సభలు మానుమని వుత్తరువు లిచ్చుటయు బ్రిటిషు ప్రభుత్వ విధానమున తప్పు చెప్పుటను లేని విషయము. ఇందువలన అధికారులు అల్లరి చేయుదురని చెప్పిన అశాంతి పరులకు మరింత ప్రోత్సాహం కల్గించుటయే యగును.

కాని అట్టి అశాంతిపరులు వెంకటగిరి పట్నంలోగాని నాడు పట్నములలోకి వచ్చిన వారికిగాని ఒక్కరును కనుపడ లేదు. సాయంకాలము నాల్గు అయిదు వేలమంది ప్రజలతో కళ్యాణ మంటపము వద్ద సమావేశమైన సభయందు నేనున్ను శ్రీమాన్ విశ్వనాథమహారాజు గారున్ను కూడ నుపన్యసించితిమి, ప్రస్తుత యెస్టేటు లాండు చట్టములోని లోపములను గూర్చియు ప్రభుత్వమువారు శాసన సభలో ప్రవేశపెట్టనున్న బిల్లు యీ లోపమును పూర్తిచేయజాలదనియు అడవుల విషయములోను సుక్తిబందరు (remissions) విషయములోను తదితర విషయములోను ప్రజలకు గల యిబ్బందులను తొలగించ గల నూతన బిల్లు ప్రభుత్వమువారు ప్రవేశపెట్టవలెనని రహితులయొక్క యుద్దేశ్యమైనచో అట్టి అభిప్రాయమును స్పష్టపర్చుటకు రయితులకు సర్వ విధముల హక్కు గలదనియు అట్టి హక్కును యెట్టి నిషేధపు టుత్తర్వులును తీసివేయ జాలవనియు నేను స్పష్టపర్చితిని. ఇంత పెద్ద సభ జరిగినను యెక్కడను మేజిస్ట్రీటుగారు తెలియపర్చిన దుండగములుగాని అశాంతి కారణములుగాని కనుపడ లేదు.

ఈ ఉత్తర్వువలన జమీందారులకున్ను రయితులకున్ను గల వ్యవహారములో కూడ జమీందారు పక్షము నవలంబించుట ప్రభుత్వమువారి నూతన విధానములో ఒకటియాయెనని ఊహించుట కవకాశము కల్గుచున్నది. సభలు దిగ్విజయముగా జర్గినవి. అనేక ముఖ్య తీర్మానములు గావింపబడినవి. కాని యిట్టి నిర్బంధ విధానము వలన రయితుల యుద్యమమునకు నెల్లూరి జిల్లాలోనేగాక ఆంధ్ర రాష్ట్రీయమంతటకూడా మరింత బలము కల్గినదని నమ్ముచున్నాను. యీ బ్రిటిషు ప్రభుత్వముయొక్క అండ క్రింద పూర్వము వలెనే తమ నిరంకుశత్వమును సాగించవచ్చునని నమ్మకముతోనున్న జమీందారులెల్లరున్ను తమ అభిప్రాయములను మార్చుకొని రయితులకు తమవలన గలుగుచున్న అక్రమములను నివారించుటకై వెంటనెరగు చర్య తీసుకొనెదరుగాక.

ఇందునుగూర్చి మద్రాసు ప్రభుత్వమువారు తమ అభిప్రాయమును స్పష్టపరచ వలసియున్నది. అనగా "జమీందారుల వ్యక్తి లాభములు వారియొక్క కోరికలను బట్టియే మేము నడిచెదము." అని యయిన ప్రభుత్వమువారు చెప్పవలయును. యిట్టి అక్రమపు టుత్తర్వులిచ్చిన మేజిస్ట్రీటుగారిపైన తగు చర్యలునైన తీసుకొనవలయును.

మద్రాసు శాసన సభ్యులు యిందునుగూర్చి సభలో ప్రభుత్వమువారిని ప్రశ్నించి అడ్జర్నమెంటు తీర్మానము నుపాదించియు తీవ్రసంచలనము నొందిన ప్రజాభిప్రాయమును వ్యక్తపరచవలెనని కోరుచున్నాను.

### రైతు సోదర్లకు విన్నపము.

ఆంధ్ర రైతు సోదరులారా! వెంకటగిరిలో జర్గిన పై అంశములను మిమ్ములందరిని మిక్కిలి కలవరపర్చునని నాకు తెలియును. ఇది యావదాంధ్ర జమీందారీ రయితులకు సంబంధించిన విషయము. మీరు తగు సంఘ శక్తిని గల్గియున్నచో యిట్టి వుత్తరువులు యేమియు చేయజాలవు. జమీందారీ రయితుల ఉద్యమ చరిత్రలో వెంకటగిరి సభలు ప్రాముఖ్యతను గాంచగలవు. ఇందునుగూర్చి ప్రతి జమీందారీ గ్రామములోను సభలను గావించి గూడూరు మ్యాజిస్ట్రీటుగారి వుత్తర్వులను ఖండించుచూ తీర్మానములు చేసి ప్రభుత్వమునకున్ను పత్రికలకున్ను యీ సంఘమునకున్ను పంపగోరుచున్నాను. ఇట్టి చర్యలు న్యాయ ధర్మములపైన ఆధారపడిన మన ఉద్యమమునకు జయసూచకములనియు, మనము యెట్టి పరిస్థితులలోను శాంతమును వీడరాదనియు మనవి చేయుచున్నాను.

---

## నెల్లూరు జిల్లా కోర్టులో.

**O. P. No 46 of 1931.**

Between:—

1. అల్లారెడ్డి శేషమ్మ
2. డిటో యశోదమ్మ

మైనర్లు అయినందున పోషణకర్త దువ్వూరు రామమ్మ } పిటిషనర్లు.

AND

1. అల్లారెడ్డి క్రిష్ణారెడ్డి వగయిరా. } రెస్పాండెంట్లు.

నెల్లూరు తాలూకా కోడూరు కాపురస్తురాలు అల్లారెడ్డి సుబ్బమ్మ తే 30-5-1931 దిన వ్రాయించియిచ్చిన వీలునామా ప్రకారం ఆమెకు రావలసిన బాకీకి వార్సు సర్టిఫికేటు యిప్పించవలసినదిగా పిటిషనర్లు పయి నెంబరు పిటిషను దాఖలు చేసుకున్నందుకు కోర్టువారు తే 23-9-31 దికి వాయిదా వేసియున్నారు గనుక యిందును గురించి అక్షేపణలు గలవారు సదరు తే 23-9-31 ది నాడు కోర్టులో తెల్పుకొనవలసినదిగా యిందువల్ల తెల్పడమయినది.

(Sd) **C. Malekondiah,**
పిటిషనర్ల అడ్వొకేటు.
18-9-31.

---

## నెల్లూరు జిల్లా కోర్టులో

O. P. No 56 of 1931

పేకేపి లక్ష్మయ్య ... పిటిషనరు.

నెల్లూరు తాలూకా కొత్తపాళెం కాపురస్తుడు పాలపర్తి వెంకట్రమణయ్య తే 4-7-1928 దిన వ్రాయించి యిచ్చిన వీలునామా ప్రకారం ఆయనకు రావలసిన బాకీకి వార్సు సర్టిఫికేటు యిప్పించవలసినదిగా పిటిషనరు పయి నెంబరు పిటిషను దాఖలు చేసుకున్నందుకు కోర్టువారు నోటీసుకు గాను తే 10-10-1931 దికి వాయిదా వేసినారు గనుక యిందును గురించి అక్షేపణలు గలవారు సదరు వాయిదానాడు కోర్టులో తెలుపుకొనవలసినదిగా తెల్పడమయినది.

(sd.) **C. Malekondiah**
పిటిషనరు అడ్వొకేటు
18-9-31

సంపాదకుడు, ప్రకాశకుడు:— నెల్లూరు వెంకటాద్రినాయుడు; రామకృష్ణ ముద్రాక్షరశాలలో మన్నేపల్లి రామకృష్ణరావుగారిచే ముద్రితము, నెల్లూరు.